కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :02, సంచిక : 364 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఏప్రిల్ 12, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



# మూసీ పనులను వేగవంతం చేయాలి...

- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బ్రిడ్జి నమూనాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలన్న సీఎం

**హైదరాబాద్, ఏప్రిల్ 11(తెలుగు వెలుగు):** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూ ఘాట్ వద్ద నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పైన బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని చెప్పారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు,

వివరాలు 2లో



# అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం

- 2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం
- విపక్షాలది కుటుంబ రాజకీయం
- వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం
- వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా

**వారణాసి,11(తెలుగు వెలుగు):** భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని

వివరాలు 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

- ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం
- 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే
- దానిపై రుణాలు ఎలా తెచ్చారో చెప్పాలి
- దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్



**హైదరాబాద్,11(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల

వివరాలు 2లో

# భారత్, చైనా సుంకాల గొడవ

- భారత్ అప్రమత్తంగానే ఉందన్న జైశంకర్



**న్యూఢిల్లీ,11(తెలుగు వెలుగు):** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందర గోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారత దేశం తన ప్రయోజనాలను కాపాడుకో వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రెండు అతి పెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య పరంగా నువ్వా నేనా అన్నట్లుగా సుంకాల యుద్ధం సాగుతోందన్నారు. జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగాఅధికారం చేపట్టిన వెంటనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం వాషింగ్టన్‌తో చర్చలను వేగవంతం చేశామని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు. కానీ, ట్రంప్ తన మొదటి పదవీకాలం సమయంలో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చక పోవడంతో ఇండో- అమె రికా వాణిజ్య విధానంపై తీవ్రమవుతున్న అనిశ్చి తి నెలకొందన్నారు. కాగా, ఇప్పుడు మాత్రం ఆ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ప్రయత్ని స్తోందని తేల్చి చెప్పారు. అయితే, ప్రస్తుతం అమెరికాలో ఆందోళనకర వాతావ రణం నెలకొ నడంతో.. చర్చల్లో వేగం తగ్గిపోయి ందన్నారు. అయితే, యుఎస్-చైనా మధ్య సంబంధాలు చాలా భిన్నంగా ఉన్నాయని చెప్పు కొచ్చారు. ఇక, 1947లో భారత్ కి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అమెరికా- చైనా మధ్య తీవ్రమైన పోటీ- ఉండేది.. మేము చిక్కుకు పోయా మన్నారు.. కాగా, ఇరు దేశాల మధ్య కొన సాగు తున్నది వాణిజ్యం, రాజకీయం, రక్షణ సమ స్య కాదు.. ఇది చాలా సున్నితమైన అంశమని భార త విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు.

# భావితరాలకు స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిభా పూలే

- పూలే 198 జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు



**రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 11(తెలుగు వెలుగు):** ఆధునిక యుగ వైతాళికుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్యస్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిభా పూలే 198వ జయంతి సందర్భంగా సిరిసిల్ల

వివరాలు 2లో



# 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 11(తెలుగు వెలుగు):** గడచిన ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసిలో 2వేలకోట్లు పన్ను వసూళ్లు జరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3వేల కోట్లు లక్ష్యంగా నిర్దేశిరచుకున్నామని కమిషనర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసమే ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో గ్రేటర్‌లో రూ.2వేల కోట్లకుపైగా ఆస్తి పన్ను వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కమిషనర్.. ఆస్తి పన్ను విభాగంలోని అధికారులు, సిబ్బందిని సత్కరించారు. బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆస్తి పన్ను చెల్లించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఆస్తి పన్నుకు

వివరాలు 2లో

# పేదలకు మూడు రంగుల కార్డులు

- ఆపై వర్గాలకు ఆకుపచ్చ కార్డులు
- త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ
- కేంద్రం ఇచ్చేది దొడ్డు బియ్యమే
- మేం సన్న బియ్యం ఇస్తున్నాం: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఏప్రిల్ 11(తెలుగు వెలుగు):** దారిద్ర్య రేఖకు దిగువన ఉండే వర్గాల(బీపీఎల్)కు మూడు రంగుల కార్డులు, ఎగువన ఉండేవారి(ఏపీఎల్)కి ఆకుపచ్చ రంగు రేషన్ కార్డులు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి

వివరాలు 2లో



# బిఆర్ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

- ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు



**హైదరాబాద్, 11(తెలుగు వెలుగు):** హనుమకొండలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం విచారణ జరిగింది. ఆ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని

వివరాలు 2లో

# తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం...

- వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు
- త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్
- వెల్లడించిన మంత్రి సీతక్క





## పూలే విగ్రహానికి నివాళ్లర్పించిన సీఎం రేవంత్ రెడ్డి...

### - పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు, నగర మేయర్, అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 11(తెలుగు వెలుగు):**మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ అంబర్‌పేటలోని విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటుకు సంబంధించి నెక్లెస్ రోడ్డు మార్గం, ఐమాక్స్ సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేసి విగ్రహ ఏర్పాటుకు అవసమైన ప్రణాళికను అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

కోర్టుకు జీపీ తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సభ కోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది వరకు సభ నిర్వహిస్తామని గులాబీ పార్టీ పేర్కొంది. అయితే అందుకు పోలీసుల అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. 17లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలంటూ విచారణను వాయిదా వేసింది.

## 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లోనే పరిష్కరించాలని నిర్ణయించాం. నగరంలో చేపట్టిన జీఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయింది. దాని వల్ల ఆస్తి పన్ను వసూళ్లు మరింత పెరగొచ్చన్నారు.

## టెట్ షెడ్యూల్ విడుదల

### - జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు

**హైదరాబాద్, 11(తెలుగు వెలుగు):** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

## గోదావరి-బనకచర్లపై ముందుకెళ్లకుండా చూడండి

### - గోదావరి బోర్డుకు తెలంగాణ ఇఎన్సీ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 11(తెలుగు వెలుగు):** గోదావరి–బనకచర్లపై ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ కార్యాలయం లేఖ రాసింది. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని కోరింది. ఈ నెల 7న జరిగిన సమావేశంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించామని పేర్కొంది.. గోదావరి–బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారు. కానీ, మరుసటి రోజే ఏపీ జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఆలస్యం చేయకుండా తక్షణమే ఏపీని నిలువరించాలని లేఖలో పేర్కొంది.

## మూసీ పనులను వేగవంతం చేయాలి...

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్‌ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలన్నారు. సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఉండే విధంగా డిజైన్లను ఎంచుకోవాలన్నారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లు ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలన్నారు. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలన్నారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్‌తో కూడిన డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్‌తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటులో ఉండాలన్నారు. ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలన్నారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. మీర్ అలం ట్యాంక్‌లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు రూపొందించాలన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించి ఆ మేరకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలన్నారు. మీర్ ఆలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్‌ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలన్నారు. ఇక్కడి అభివృద్ధి ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని జూ పార్కును అప్‌గ్రేడ్ చేయాలన్నారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్‌గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలన్నారు. అభివృద్ధి ప్రతిపాదనలన్నీ పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం.నరేందర్ రెడ్డి, శ్రీనివాస రాజు, మున్సిపల్ శాఖ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

## భావితరాలకు స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిభా ఫూలే

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ చౌక్ లో మహాత్మా జ్యోతిభా ఫూలే చిత్రపటానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనాడు సామాజిక న్యాయం కోసం బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిరావు ఫూలే చూపించిన మార్గదర్శకత్వంలో వారిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. అహ్మదాబాద్ ప్లీనరీలో రాహుల్ గాంధీ దేశానికి తెలంగాణ దిక్సూచిగా ఉందన్నారు. కుల గణన చేసి బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సహచర మంత్రులు కలిసి ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్లు పెంచడం జరిగిందన్నారు. సిరిసిల్లలో జ్యోతిరావు ఫూలే విగ్రహం లేకపోవడం బాధాకరం అన్నారు. వచ్చే పూలే జయంతి లోపు పూలే కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకోవాలన్నారు. వచ్చే ఏప్రిల్ 11 2026 నాడు విగ్రహానికి దండ వేసుకునే విధంగా ఉండాలన్నారు. రాహుల్ గాంధీ చరిత్రలో నిలిచిపోయే విధంగా జిత్నే ఆబాది ఉత్నె ఇసెదరీ అని అందరికీ న్యాయం జరగాలని వారి ఆదర్శం రాబోయే కాలంలో తెలంగాణలో సామాజిక విప్లవం సృష్టిస్తాం అన్నారు.

## పేదలకు మూడు రంగుల కార్డులు

(మొదటి పేజీ తరువాయి)



ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.కార్డుల ముద్రణ కోసం టెండర్లు పిలిచామని, త్వరలోనే కొత్త కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలోనే గొప్ప కార్యక్రమమని అన్నారు. చేశారు. కేంద్రం మనిషికి 5 కిలోల దొడ్డు బియ్యం ఇస్తుండగా.. తాము 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం ఇవ్వడానికి రూ.10,600 కోట్లు ఖర్చుకాగా.. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం కోసం రూ.13 వేల కోట్లను వెచ్చించనున్నామని ప్రకటించారు. గురువారం జల సౌధ నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్కెట్‌లో రూ.40కి కిలో సన్న బియ్యం కొనుగోలు చేసి, పేదలకు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన బియ్యం 80–90 శాతం దాకా పక్కదారి పట్టిందని.. ప్రస్తుతం ఇస్తున్న బియ్యం వంద శాతం సద్వినియోగం అవుతుందని చెప్పారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఇక ఏ రాష్ట్రంలో పండనంత వరి ప్రస్తుతం రాష్ట్రంలో పండుతోందని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో, ఉమ్మడి ఏపీలో కూడా ఈ స్థాయిలో ఉత్పత్తి రాలేదని ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వడ్ల సేకరణ కోసం 8,209 కేంద్రాలు పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని, ఇప్పటిదాకా 2,573 కేంద్రాలు తెరిచామని వెల్లడించారు. ధాన్యంలో తేమ 17 శాతం పైన ఉంటే కొనుగోలు చేయబోమని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది సన్నబియ్యం పంపిణీ కోసం 30 లక్షల టన్నుల ధాన్యం సిద్ధంగా ఉంచామని ఉత్తమ్ ప్రకటించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 90 లక్షల మందికి తెల్లకార్డులు ఉండగా.. పదేళ్లలో కొన్ని రద్దు కాగా.. కొత్తగా ఇచ్చింది 49 వేల కార్డులేనని చెప్పారు. ప్రస్తుతం 2.81 కోట్ల మందికి సన్నం బియ్యం అందుతుండగా.. కొత్తగా రేషన్‌కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయితే ఆ సంఖ్య 3.10 కోట్ల మందికి చేరే అవకాశం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వనందున హైదరాబాద్‌లో సన్న బియ్యం ఇవ్వడం లేదని, ఎన్నికలు పూర్తికాగానే ఇస్తామని తెలిపారు.**వాలంతరికి పూర్వ వైభవం తెస్తా: ఉత్తమ్...** వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(వాలంతరి)కి పూర్వ వైభవం తీసుకువస్తానని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని వాలంతరిని గురువారం ఆయన సందర్శించారు. ఈ నెల 14న సీఎం రేవంత్‌రె డ్డి చేతుల మీదుగా 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు(జేటీవో), 224 మంది అసిస్టెంట్ ఇంజనీర్ల(ఏఈ)కు నియామక పత్రాలు అందించే కార్యక్రమం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ఉత్తమ్ ఏర్పాట్లను పరిశీలించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

(మొదటి పేజీ తరువాయి)

వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారధ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ–జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ తాకట్టు– పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు– అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు– అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం...

- వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు
- త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ • వెల్లడించిన మంత్రి సీతక్క



**వరంగల్,11(తెలుగు వెలుగు):** తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## తెలంగాణ దేవాదాయ శాఖ ధార్మిక సలహాదారుగా గోవింద హరి



హైదరాబాద్ రాష్ట్ర దేవాదాయ శాఖ భవన్ లో తెలంగాణ ధార్మిక సలహాదారుగా గోవింద హరి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అప్పారెడ్డిగూడ మాజీ ఉప సర్పంచ్ సీతారాములు, లింగారెడ్డి గూడ మాజీ ఎంపిటిసి భీష్మ రామకృష్ణ,అంతారం రాంచందర్,సుంకం లక్ష్మయ్య పాల్గొన్నారు.

## అనపర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం





**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం కొప్ప వరంలో రూ.43 లక్షల వ్యయంతో నిర్మించనున్న నాలుగు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం శుక్రవారం ఎం జి ఎన్ ఆర్ జి ఇ ఎస్ నిధులు రూ.35 వేలుతో నిర్మించిన పశు వులు త్రాగే నీరు నిల్వ ఉంచే తొట్టి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ఎంజిఎన్ ఆర్జిఈఎస్ నిధులు రూ. రెండు లక్షల 30 వేల తో నిర్మించిన గోకులం ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.అనపర్తి మండలం పీరా రామచంద్రపురంలో 32 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఐదు సిసి రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కర్రి శేషారత్నం, ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభ కార్యాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరు...



**మానకొండూర్,ఏప్రిల్11:** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం జరిగిన పలు శు భకార్యాలకు హాజరయ్యారు. తొలుత రేకుర్తి లోని రాజశ్రీ గార్డెన్స్ లో జరిగిన తిమ్మాపూర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు కుమారుడు, సీనియర్ జర్నలిస్ట్ ప్రకాశ్ రావు కుమార్తె పెళ్లి నిశ్చితార్థ వేడుకకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, అన్నమనేని నర్సింగరావు, ఎస్. కొండల్ రావు, మామిడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామంలో జరిగిన పార్నంది నరసయ్య కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి,పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కనకం అశోక్ హాజరయ్యారు.

## శుక్రవారం సభ, పోషణపక్షం

**గంగాధర11:** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలో మల్లాపూర్ గ్రామంలో , నడింపల్లి అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం సభ మరియు పోషణ పక్షంలో భాగంగా అన్న ప్రసన్న కార్యక్రమం చేయడం జరిగింది. వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణులకు బాలింతలకు వివరించడం జరిగింది, సిడిపిఓ నర్సింగరాణి ,సూపర్వైజర్ రేణుక ,పోషణ బీసీ శ్రీధర్ ,స్పెషల్ ఆఫీసర్ శివ నాగేందర్ రెడ్డి ,గ్రామపంచాయతీ సెక్రెటరీ సాయి కుమార్ ,అంగన్వాడి టీచర్స్ కవిత,రమణ ఆయా శైలజ,ఆశా శారద గర్భి ణులు బాలింతలు ఫ్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలో భారీ వర్షం.. జాగ్రత్త అస్సలు బయటికి రావద్దు..



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:** కాలజ్ఞానంలో బ్రహ్మంగారు చెప్పినట్లు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి... పట్టపగలే చుక్కలు కనిపిస్తాయి, మహిళలు అర్ధరాత్రి వరకు రోడ్లపై తిరుగుతారు, వితంతువులు రాజ్యమేలుతారు, అని ఇంకా ఎన్నెన్నో విషయాలు తెలిపిన విషయం విధితమే... అదేవిధంగా ఆయన చెప్పిన విధంగానే ఒక్కొక్కటి జరుగుతూనే ఉన్నాయి. అందులో భాగంగా వర్షాకాలంలో ఎండలు మండుతాయి, ఎండాకాలంలో వర్షాలు కురుస్తాయి , అని ఆనాడే తెలిపినట్లు... కాలికాలం అంటే ఇదేనేమో.. ఎండలు మండిపోతున్న ఈ వేసవిలో లో అప్పటికప్పుడే వాతావరణం మారిపోతోంది.. ఉన్నట్టుండి వర్షం కురుస్తోంది. ఈ మధ్యకాలంలో గత ఐదు ఆరు సంవత్సరాలుగా తరచూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది.అకాల వర్షం మండే ఎండల నుంచి రిలీఫ్ ఇస్తున్నప్పటికీ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇక సిటీ జనాలకు ఈ వర్షం ఉక్కపోత నుంచి కాస్త రిలీఫ్ ఇస్తోంది కానీ.. వర్షం కురిసే సమయంలో రోడ్లపై ఉన్నోళ్లకు మాత్రం వాటర్ లాగింగ్స్, ట్రాఫిక్ జాంతో నరకం కనపడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ జనాలకు వర్షం కురిస్తే ప్రత్యక్ష నరకమే అని చెప్పాలి. ఇదిలా ఉండగా.. ( ఏప్రిల్ లో ) గత వారం నుంచి కురుస్తున్న వర్షాలే దీనికి తార్కాణం .... హైదరాబాద్ లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని గంటలకే ఇవాళ వర్షాలు పడడం సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది వాతావరణశాఖ. ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి. కూకట్ పల్లి, బాచుపల్లి, మూసాపేట్, ఎస్సార్ నగర్, మియాపూర్ కొండాపూర్, లింగంపల్లి, మాదాపూర్, మదీనాగూడ చందానగర్, తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలు పలు జిల్లాలలో వర్షం కురుస్తోంది. వర్షం కురిసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపింది వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని.. రోడ్లపై తెరిచి ఉన్న మ్యాన్ హెుల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు. వర్ష ప్రభావిత ప్రాంతాలకు వెళ్లేవారు వర్షం తగ్గేంతవరకు ఆగి వెళ్లడం మంచిది.

# సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే..

- ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం ...
- నీలం మధు ముదిరాజ్..
- చిట్కుల్‌లో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి..





మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలె చిత్ర పటానికి నీలం మధు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా దశాబ్దాలుగా ప్రజల న్యాయబద్ధ డిమాండ్ లైన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కూకట్పల్లిలో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహాత్మ జ్యోతిబాపూలే 198'వ జన్మదినం సందర్భంగా కూకట్ పల్లీ డివిజన్ లోని పోలింగ్ బూత్ నెంబర్ 7 లో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం , కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడని కొనియాడారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు సమానంగా చూశారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పూలే బాటలో నడుస్తూ బేటి బచావో' బేటి పడావో అంటూ మహిళల సంరక్షణ తోపాటు వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని రాజేశ్వర రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్శనపల్లి సూర్యారావు,డివిజన్ నాయకులు అనంత నాగరాజు, కట్టా శంకర్ రెడ్డి, కోడిచెర్ల రాఘవేందర్ సంతోష్ గుప్తా, కిరణ్ కుమార్, రమణారెడ్డి, ప్రశాంత్, ఫణీంద్ర శర్మ, వినయ్ కుమార్, మంజునాథ్, శేఖర్,సంతోష్ పాల్గొన్నారు.

# కొమ్మూరి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు






**తెలుగు-వెలుగు ప్రతినిధి:చేర్యాల:** సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జనగామ డీసీసీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు ప్రజలకు పిలుపునిచ్చారు. మహాత్మాజ్యోతి రావు పూలే 198వ జయంతి పురస్కరించుకుని శుక్రవారం చేర్యాల క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు ,జనగామ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు . ఈ సందర్భంగామాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బాల్య వివాహాల నిర్మూలనకు, విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలేను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు.ఆ మహానుభావుడి సేవా నిరతి, అణగారిన వర్గాల పట్ల ఆయనకున్న అవాజ్యమైన ప్రేమాభిమానాలను మననం చేసుకుంటూ ఆ మార్గదర్శికి ప్రణామాలు అర్పిస్తున్నట్లు తెలిపారు. శతాబ్దం కాలం నాడు ఆచార వ్యవహారాలు, కుల వ్యవస్థతో కూడిన ఛాందస భావాలు తీవ్రంగా ఉండేవని, అటువంటి పరిస్థితులలో కాలానికి, సమాజానికి ఎదురెల్లి సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యం కోసం పాటుపడిన ధీశాలి పూలే అని అభిప్రాయపడ్డారు. ఆడబిడ్డలకు చదువు ఎంతో ముఖ్యమని నమ్మి వారి విద్యాభివృద్ధికి అహరహం శ్రమించిన గొప్ప సంస్కర్త అని, వితంతువుల బిడ్డలు అనాథలు కాకూడదని నమ్మి వారికి అండగా నిలబడిన నిస్వార్థ సేవకుడు అని కొనియాడారు. పూలు అమ్మే చిరు వ్యాపారిగా జీవితం ప్రారంభించి రచయితగా, తొలితరం స్వతంత్ర యోధునిగా, కార్మిక ఉద్యమ నేతగా, రైతు బాంధవునిగా ఆయన ప్రజాజీవితం అజరామరం అని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు కొనియాడారు. నేటి రాజకీయ పక్షాలు సైతం ఆయన చూపిన సామాజిక న్యాయం, సామాజిక ప్రభుత్వం అనే మార్గంలో పయనించడం ఆయన దార్శనికతకు, ముందు చూపునకు తార్కాణమన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మునిసిపలిటీ వద్దు గ్రామ పంచాయతీలు ముద్దు



జిన్నారం బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా అంబేద్కర్ విగ్రహం కు %వీ=ా% గారికి మరియు %వీుణా% గారికి వినతిపత్రం అందజేసినా బి ఆర్ స్ పార్టీ నాయకులు ముఖ్య అతిగా విచ్చేసిన పఠాన్ చెరువు బి ఆర్ స్ పార్టీ ఇంచార్జి ఆధార్ష్ రెడ్డి గారు, కోలన్ బల్ రెడ్డి గారు, కార్పెంటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు,జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు ఈ రోజు జిన్నారం మండలం కేంద్రం లో న్నారం మండలం 10 గ్రామలను మునిసిపల్ చేయవద్దు అని బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం కి, %వీ=ా% గారికి మరియు %వీుణా% గారికి వినతిపత్రం ఇచ్చి %వీుణా% ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఈ నిర్ణయం ను వెంటనే ఆపివేయాలి అని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేయడం జరిగింది లేని యడల తీవ్ర పరిణామాలు ఉంటాయి అని ఎచరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా పఠాన్ చెరువు నియోజకవర్గం ఇంచార్జి ఆధార్ష్ రెడ్డి గారు, జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు, మెట్టు కుమార్ యాదవ్ గారు, కోలన్ బల్ రెడ్డి గారు, మాణిక్ యాదవ్ గారు, జిన్నారం బి ఆర్ పార్టీ అధ్యక్షులు రాజేష్, జిన్నారం తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శివ రాజ్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, జనార్దన్, కదిర్, వెంకటయ్య, బి ఆర్ స్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేష్ రెడ్డి, మహేష్, శ్రీనివాస్ యాదవ్, రాము, దేవందర్, నారాయణ అను బంధం సంగళ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, రామకృష్ణ,ఆంజనేయులు, కదిర్, నాయకులు మంద రమేష్, శ్రీకాంత్ గౌడ్, అంజి గౌడ్, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, సింహ రెడ్డి, మహేష్ యాదవ్, నాగరాజు, రవి,గోవర్ధన్ రెడ్డి, నర్సారెడ్డి, మహేందర్ రెడ్డి, మహేష్,బాలరాజ్, ఇదిగాని మల్లేష్, నిఖిల్ గౌడ్, వికాస్, శ్రీధర్ రెడ్డి,మల్లేశం, రాజు, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, పోచయ్య యాదవ్, రైని శ్రీను, గణేష్, బాలేష్, నవీన్, కృష్ణ, సుభాష్, కృష్ణ, రమేష్, వెంకటేష్, శ్రీహరి మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జంట నగరాల హైదరాబాద్ సికింద్రాబాద్ జిల్లా ప్రముఖ బీసీ నాయకులు తలసానిని బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ కు ఆహ్వానించిన రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



తేదీ 13 ఏప్రిల్ 20 25 ఆదివారం 9 గంటలకు బీసీ ఆరాధ్య దైవం బిపి మండల్ బిసి కమిషన్ చైర్మన్ బిపి మండల్ అవార్డ్స్ ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం కొరకు జంట నగరాల నుండి యే గాక 33 జిల్లాల నుండి బీసీ ప్రముఖ నాయకులను అభిమానులను ముఖ్య కార్యకర్తలను ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా అన్న మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారిని గౌరవప్రదంగా మండల ఫంక్షన్ అవార్డ్స్ కు ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ తలసాని గారితో మాట్లాడుతూ తప్పనిసరి మీ మిత్ర బృందం కార్యకర్తలు అభిమానులు అందరితో కలిసి అవార్డు ఫంక్షన్కు వచ్చి జయప్రదం చేయాలని కోరడం జరిగింది. తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు కూడ మర్యాదపూర్వకంగా నా మిత్రమండలి కార్యకర్తలు అభిమానులతో కలిసి వచ్చి మండల అవార్డుల ఫంక్షన్ సమావేశాన్ని విజయవంతం చేస్తామని చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆహ్వాన పత్రం ఇచ్చి శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బిసి సంఘం అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ అడ్వకేట్, శేరిలింగంపల్లి సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ యాదవ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ గారు కలిసి ఆహ్వానించడం జరిగింది.

# మెగా జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రి సీతక్క, కొండ సురేఖ







**వరంగల్ :** వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లోని%MK నాయుడు కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ( సీతక్క) తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే,రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అప్జల్ బియాబాని ఖుస్రో పాషా, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు, జిల్లా, జిడబ్ల్యూ ఎంసీ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. మంత్రి కొండ సురేఖ కామెంట్స్ 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగులు కల్పిస్తున్నాంఎన్నికల ముందు చెప్పాం.. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిపిస్తామని అందులో భాగంగానే ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పై ప్రత్యేక దృష్టి సాధించారు గత ప్రభుత్వంలో 10సంవత్సరాలు నిర్లక్ష్యంగా వ్యవహరించింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగులు కల్పించాం ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్ మేళాను నిర్వహించాం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతోందిరద్దీ ఎక్కువగా ఉంది ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ చూడాలి.. తొక్కిసలాట లేకుండా జాగ్రత్తలు తీసుకొండి ఓపికతో ఇంటర్వ్యూ పూర్తి చేసి ఉద్యోగం సాధించాలి. మంత్రి సీతక్క కామెంట్స్ తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగుల కోసం కేసీఆర్ పాలనలో 10 ఏళ్లలో 10వేల ఉద్యోగాలు ఇవ్వాలనే రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాగా 60వేల ఉద్యోగాలు ఇచ్చింది. త్వరలో అంగన్వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తాం ఇలాంటి జాబ్ మేళాను ఉపయోగించుకోవాలిఅవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దు... ఉపయోగించుకోవాలి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలి ఉద్యోగం చేస్తునే పట్టుదలతో మరొక అవకాశం కోసం ప్రయత్నం చేయండి అవకాశాలు అందిపుచ్చుకొని ముందుకు సాగండి సొంత ఊరు దాటితేనే.. భవిషత్ బంగారం అవుతుంది అంకిత భావంతో పని చేయండి.

# బిజెపి కుల పార్టీ కాదు బలమైన క్యాడర్ ఉన్న పార్టీ...

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారతీయ జనతా పార్టీ 45'వ స్థాపన దివస్ వేడుకలు ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో గౌతం నగర్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కార్యకర్తలు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గౌతమ్ నగర్ భూత్ అధ్యక్షుడు రాదేశ్యామ్ పార్టీ జెండా ఆవిష్కరించరు. భారతీయ జనతా పార్టీ కుటుంబం కుల పార్టీ కాదని జాతీయ సమైక్యత భావం కలిగిన పార్టీఅని భారత్ మాతాకీ జై భారత్ అంటే మన దేశ భూమి అని పేర్కొన్నారు. మన వారసత్వ సంపద సంస్కృతికీ అని భావిస్తూ దేశం పట్ల అంకిత భావం కలిగినటువంటి కార్యకర్తలున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, భారత్ మాతాకీ జై అనే నినాదంతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలను సంరక్షిస్తూ అభ్యున్నతికి పాటుపడుతున్న పార్టీ బిజెపి మాత్రమేనాని రాజేశ్వరరావు తెలియజేశారు. అనంతరం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే 198'వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదగిరి, బాలేష్, రఘు ,సురేష్ ,అశోక్ ,శివ, గోపాల్, ఉషారాణి ,బేతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**జిన్నారం మండల్ తో కలిపి 10 గ్రామపంచాయతీలు జిన్నారం గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా రేవంత్ రెడ్డి సర్కార్ దొరిబిదితో కలిపి పేద ప్రజల భారీగా ఇంటి పన్నులు నల్ల బిల్లులు పెంచాలని ఆలోచనతో మరి జిన్నారం మండల్ లో ఉన్న రైతులు వాళ్ళ పొలాలు నాశడం చేయడమే రేవంత్ రెడ్డికి ఉన్న అలవాటు రేవంత్ రెడ్డి జిన్నారం మున్సిపాలిటీ చేయాలంటే ఒక పది పదిహేను కంపెనీలు ఉంటే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుంది ఇప్పుడు జిన్నారం మున్సిపాలిటీ అయితే కిరణా షాపులో పేద ప్రజలు రైతులు టాక్సీలు బాగా పెంచి నీ ఖజానాలో నింపుకోవాలని చూస్తున్నావు నీకు దమ్ముంటే పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చు వికలాంగులకు 6000 పించిని వితంతువులకు 4000 పెంచిని వృద్ధులకు 4000 పెంచిని ఒంటరి మహిళలకు 4000 పెంచిని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 పించని దళిత బందు 12 లక్షలు నీ హామీలన్నీ మొత్తం కలిపితే 420 ఇది చేత కాకుండా ప్రజలను మభ్య పెట్టాలని ఆలోచనతో మున్సిపాలిటీ అని ప్రజలను మోసం చేయడానికి ఇది ఒక వేషం వేసుకొని అన్ని చేసినట్టు ఇది ఒకటే ఉంది అన్నట్టుగా వస్తే ప్రజలు చెప్పులు మెడలేసి కొడతారు రేవంత్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి అనుచరులతో ఎటువంటి దెబ్బలు పడ్డాయో**

# నరేంద్ర మోడీ నాయకత్వంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ఆదర్శవంతంగా భారతదేశం: వడ్డేపల్లి రాజేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిజెపి 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి డివిజన్ పోలింగ్ బూత్ నంబర్ 7 లో నిర్వహించిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.స్థాపన దివస్ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూకట్ పల్లీ డివిజన్ 7'వ బూత్ అధ్యక్షుడు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 7'వ పోలింగ్ బూత్ లో ఘనంగా నిర్వహించారు.బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరించారు భారతదేశ ప్రజల యొక్క సంక్షేమని కోరుతూ వారి అభ్యున్నతికి పాటుపడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలలో దిగ్విజయంగా నిర్వహిస్తూ ప్రపంచానికి ఆదర్శవంతంగా మన భారతదేశం నిలుస్తుందని రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్మనపల్లి సూర్యారావు,డివిజన్ నాయకులు అనంత నాగరాజు, కట్టా శంకర్ రెడ్డి, కోడిచెర్ల రాఘవేందర్ సంతోష్ గుప్తా, కిరణ్ కుమార్, రమణారెడ్డి, ప్రశాంత్, ఫణీంద్ర శర్మ, వినయ్ కుమార్, మంజునాథ్, శేఖర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు జ్యోతీరావ్ గోవిందరావ్ పులే... కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట నిలిచారని విద్య యొక్క విశ్వీ కరణను సమర్థించిన మొదటి సంస్కర్త, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని కొనియాడారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని చెప్పారు.ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, సతీష్ రావు, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, సోమయ్య, రా%శీ%చందర్, రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు,జగదీష్ గౌడ్, యశ్వంత్, అఖిల్, మల్లేష్,సంతోష్, వాసు, హరీష్, ప్రవీణ్, రవి,సాయి, కిరణ్, సానప్ప, రాజు, వినయ్, హరీష్, రవి, రాధిక, రాధా, మాధవి రెడ్డి, అవనిత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించినటువంటి

# రాజ్యాంగాన్ని అపహాస్యం

**● రాజ్యాంగం ద్వారా సంక్రమించినటువంటి హక్కులను కాలరాస్తూ**

**● మహాత్మా గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని మంటకలుపుతున్న బిజెపి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** రాజ్యాంగ పరిరక్షణ కోసం సమ సమాజ నిర్మాణం కోసం గాంధీజీ ఆశయ సాధన కోసం గాందేయవాదంతో శాంతియుత మార్గంలో రాజ్యాంగం మనకు ఇచ్చినటువంటి వాక్కు స్వాతంత్ర్య హక్కుతో ప్రజా ఉద్యమం చేయాలని తద్వారా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్‌లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్ అధ్యక్షతన ఫతేనగర్ డివిజన్‌లో ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ళ నాగిరెడ్డి గారి సౌజన్యంలో, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ఆధ్వర్యంలో హరిజన బస్తీ లోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన భగత్ సింగ్ పార్క్ మీదుగా చౌరస్తా వరకు నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ , కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం , టీపీసీసీ సెక్రటరీ ప్రోటోకాల్ కమిటీ సూరజ్ తివారి, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, లక్ష్మయ్య, , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పులివెందుల అర్బన్ ఏప్రిల్ 11:-** నేడు 2వ శనివారం పులివెందుల 132 కెవి సబ్ స్టేషన్ లో మెయింటినెన్స్ పనులు వున్నందున ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్లపురెడ్డిపల్లి ,ఈకొత్తపల్లి ,సరస్వతి మైన్స్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మరియు వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును అని పులివెందల రూరల్ విద్యుత్ ఏఈ రమేష్ తెలిపారు . విద్యుత్ సరఫరా లో అంతరాయాన్ని ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరారు.

# మొక్కలను పంపిణీ చేసిన తహసిల్దార్



**యాడికి ఏప్రిల్ 11:-** యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి మండల రైతులకు మామిడి, అల్ల నేరేడు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మొక్కలను రైతులు సంరక్షించుకోవాలన్నారు. ప్రతి రైతు తమ పొలాల్లో ఒక మొక్కను పెంచుకుంటే కాలుష్య నివారణ తగ్గి వర్షాలు కురుస్తాయన్నారు. వచ్చే వర్షాకాలంలో ప్రతి రైతుకు ఒక మొక్కను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో దామోదర్ నాయుడు, భీమేశ్వర్ రెడ్డి, రైతులు హరి, రఘు, ఐ టి డి పి అధ్యక్షుడు నరసింహ చౌదరి, సెల్ పాయింట్ చాంద్ బాషా, నీలకంఠ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏపీవోను సన్మానించిన టిడిపి నాయకులు



**యాడికి ఏప్రిల్ 11:-** యాడికి నూతన ఏపీఓ మద్దిలేటిని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ .. జాబ్ కార్డు ఉన్న ఉపాధి కూలీలందరికీ పని దినాలు కల్పించాలని కోరారు. పనిచేసే చోటు కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, నరసింహ చౌదరి, నీలకంఠ రెడ్డి, సెల్ పాయింట్ చాంద్ భాష, చందు, ఫిరోజ్, వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# దేవర మహొత్సవంలో పాల్గొన్న వైసిపి జిల్లా నాయకురాలు శశికళ



**ఆస్పరి ఏప్రిల్ 11:-** ఆస్పరి మండలం వలగొం డ్ల గ్రామంలో కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళా నాయ కురాలు శశికళ కృష్ణ మోహన్ పాల్గొన్నారు. శుక్రవారం ఆస్పరి మండలం వలగొండ్ల గ్రామంలో వెలసిన కాళికా దేవి ఊరు దేవర మహొత్సవంలో ఆమె ముఖ్య అతిథులుగా హజరై కాళికా దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంత ముందు గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పూజానంతరం ఆమెకు వేద పండితులు ఆశీర్వదించారు.

# వరంగల్ నిట్ విద్యార్థి ఆత్మహత్య



**వరంగల్ ఏప్రిల్ 11:-** వరంగల్ నిట్‌లో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న హైదరాబాద్ – కొత్తపేటకు చెందిన హృతిక్ సాయి (22) బుధవారం నుండి కనపడకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన తోటి విద్యార్థులుగురువారం సాయంత్రం కాలేజీ సమీపంలోని వడ్డేపల్లి చెరువులో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు గుర్తించిన పోలీసులుఆ మృతదేహం హృతిక్ సాయిదే అని గుర్తించిన తోటి విద్యార్థులు మార్కులు తక్కువగా రావడంతో హృతిక్ సాయి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావు పూలే



**మహబూబాబాద్:-ఎప్రిల్ 11:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఎన్నో సంఘసంస్కరణలు చేశారని బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేశారని అలాంటి మహనీయుని మనం నిత్యం తలుచుకుంటూ ముందుకు పోవాలని అన్నారు.

## గంగమ్మ తల్లి దేవత గుడి వద్ద పూజలు చేసిన డోర్నకల్ ఎమ్.ఎల్.ఏ రాంచంద్రు నాయక్



**మరిపెడ:-** రాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి దేవత గుడి వద్ద పూజలు చేసిన డోర్నకల్ ఎమ్.ల్.ఏ రాంచంద్రు నాయక్ ఈ పూజా కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పలు గ్రామాలలో ఐ.కే.పి సెంటర్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**మరిపెడ:** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐ.కే.పి) జీవనజ్యోతి ధాన్యం కనుగోలు ఐకెపి కేంద్రలలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ హాజరై ఐ.కే.పి సెంటర్లను పలు గ్రామాలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంబంధించిన అధికారులు, వారితో పాటూ రైతన్నలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## 2025 రైతు మహోత్సవ మేళలో హాజరైన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్

**మరిపెడ:** రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు లో నిర్వహించిన మానుకోట రైతుల గురించి ప్రస్తావించి, రైతుల కష్టాలపై మాట్లాడారు. హాజరైన లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి అతిధులుగా హాజరైన కోదండ రెడ్డి (వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్), డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి (ఎమ్మెల్యే నారాయణపేట), శ్రీ మోహిని మోహన్ మిశ్రా (భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్య దర్శి) హాజరయ్యారు. మహబూ బాబాద్ జిల్లా రైతుల బాధలపై వ్యవసా య శాఖ కమిషన్ కోదండ రెడ్డి పుష్పగుచ్చం అందించి రైతుల కష్టాల గురించి కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ సానుకూ లంగా స్పందిం చిన వ్యవసాయ శాఖ కమిషన చైర్మన్ కోదండ రెడ్డిరైతుల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతు రాజ్య స్థాపనే కిసాన్ పరివార్ లక్ష్యమని డాక్టర్ వివేక్ తెలిపారు.







# షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి "ఉత్తమ జర్నలిస్టు" ఉగాది పురస్కారాలు

- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా అవార్డులు
- షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ), మిద్దెల సత్యనారాయణకు అవార్డులు
- విజయవాడలో జర్నలిస్టులకు - 2024 - 2025 సంవత్సరానికి పురస్కారం
- 34 విభాగాలు - 97 మందికి రెండు తెలుగు రాష్ట్రాల్లో అవార్డులు
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు









**షాద్ నగర్:** తన కలంతో సమాజాన్ని మేల్కొపుతూ, పీడిత ప్రజల గొంతుకలై నిలిచిన తెలుగు జర్నలిస్టులను గుర్తించి పురస్కారాలు అందించడం గొప్ప గౌరవం. ఇటువంటి ఆదర్శనీయ, మహత్తర ఆలోచనకు.. జీతాలు లేని జర్నలిస్టుల జీవితాల ఇళ్ళకు మామిడి తోరణాలు కట్టాలన్న ఆ సంకల్పానికి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాంది పలికింది. నిప్పులాంటి నిజాలను నిలువుటద్దంగా రాసి.. ప్రజలముందు ఉంచిన ముఖ్యమైన జర్నలిస్టులకు రెండు తెలుగు రాష్ట్రాలలో వారి ప్రతిభకు ఫలితం, గుర్తింపు, గౌరవాన్ని ఇవ్వాలని సంకల్పించింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, ఆంధ్రప్రదేశ్ మంత్రులు, మరికొందరు ఫిలిం ప్రొడ్యూసర్స్, నటులు, ఇతర సామాజిక కార్యకర్తల చేతులమీదుగా అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని జర్నలిస్టుల సంక్షేమ సంఘం చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల నుండి దాదాపు 97 మంది జర్నలిస్టులను ఎంపిక చేసి 34 విభాగాల్లో వారినీ గుర్తించి అవార్డులు ప్రకటించింది. ఇందులో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రాంతం నుండి బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో సీనియర్ జర్నలిస్ట్ స్థానిక వార్త రిపోర్టర్ ఎండి ఖాజాపాషా (కెపి) అవార్డుకు ఎంపిక కాగా, మరో పాత్రికేయుడు మిద్దెల సత్యనారాయణకు సామాజిక స్పృహ చైతన్యం విభాగంలో అవార్డును ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక వార్తలు ప్రజల ముందుకు తీసుకురావడం, ఎంతో నైపుణ్యత ప్రాచుర్యాన్ని పొందడం విశేషం. తెలుగు దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాల్లో ఢిల్లీ నుండి ఇతర ప్రాంతాల్లో కూడా తెలుగు జర్నలిస్టులుగా సేవలు అందిస్తున్న అనేకమందికి కూడా అవార్డులు ప్రకటించారు. **సేవలకు గుర్తింపు..** జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని సామాజిక సేవలో భాగంగా కూడా మరెన్నో విశిష్ట సేవలు అందిస్తూ సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న అనేకమంది జర్నలిస్టులకు 34 విభాగాలు 97 మందికి రెండు రాష్ట్రాల్లో అవార్డులను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతులమీదుగా అవార్డు అందజేసేందుకు విజయవాడ వేదిక ఏప్రిల్ 12న తుమ్మలపల్లి కళాక్షేత్రం సిద్ధం అయింది. ఆంధ్రప్రదేశ్ మంత్రులు తదితర ప్రముఖులు తరలిరానున్నారు. నిరంతర అప్రమత్తత, తత్పరతలతో, నిర్భీతితో, ఆశ్రితపక్షపాతానికి, అవినీతికి ఆస్కారం లేకుండా, పారదర్శకమైన వార్తలను సేకరించి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా... ఖచ్చితమైన సమాచార సారథిగా వీరు సమాజానికి అందించిన సేవలకు గాను 'తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం' ఆధ్వర్యంలో 'ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు' అందజేస్తున్నట్టు కమిటీ ప్రకటించింది. అక్షర యోధులు అందరికీ శుభాకాంక్షలనీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పురస్కారాల అవార్డు గ్రహీతల జాబితాను విడుదల చేసింది.

# మహాత్మా జ్యోతీరావు పూలే సేవలు నేటి యువతరం నేర్చుకొని సమాజసేవ చేయాలి......

- వచ్చే 200వ పూలే జయంతి కల్లా శంకర్ పల్లి బీసీ ఐక్యవేదిక భవనం నిర్మించుకుందాం......





**తెలుగు వెలుగు, శంకర్ పల్లిబీ ఏప్రిల్ 11:** దేశాని సేవ చేసిన దేశభక్తులను, మహనీయుల చరిత్రలను నేటి తరం యువతీ యువకులు తెసుకొని సమాజసేవ చేయాలని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. మహాత్మా పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం శంకర్ పల్లి బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న శిలా విగ్రహానికి పూల మాలలు వేసి బీసీ ఐక్య వేదిక ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మహాత్మపూలే మహా ధైర్యవంతుడని, యువకుల్లో దేశ భక్తిని పెంపొందిన మహనీయుడని కొనియాడారు. మాజీ ఎంపీపీ విష్ణు పంతులు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసి విఠల్ లు మాట్లాడుతూ పూలే విగ్రహ స్థాపన కోసం స్వర్గీయ బీ.క్రిష్ణ, ఎం.నర్సింహ స్వామిలు ఎంతో కృషి చేశారని, వారి కష్ట ఫలమే నేటి ఈ విగ్రహ రూపమని, వీరికి తోడు ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ లు అండగా ఉన్నారని గుర్తు చేశారు. అప్పటి కాలంలో సమాజసేవతో పాటు బీసీలలో ఐక్యత పెంపొందిచడానికి అహర్నిషలు పోరాడిని పూలే సేవలు అజరామరమన్నారు. మళ్లీ వచ్చే పూలే 200వ జయంతి నాటికి శంకర్ పల్లిలో బీసీ ఐక్యవేదిక భవనం పూర్తి కావడానికి అందరూ శ్రద్ధ వహించాలన్నారు. సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ మాట్లాడుతూ పూలే దేశం కోసం చేసిన సేవలకు ప్రజలు మహాత్మా అనే బిరుదునిచ్చారని, ఆయన సతీమణి సావిత్రి భాయి పూలే పెత్తందారులను ఎదిరించి అణగారిన ఆడపిల్లలందరిని ఏకం చేసి విద్యదానం చేసి మొట్టమొదటి భారతీయ మహిళ అని గుర్తుచేశారు. ప్రతీ గ్రామంలో పూలే విగ్రహ ఏర్పాటైనప్పుడే బీసీలలో పూర్తి ఐక్యత వచ్చినట్లని తెలిపారు. మార్కెట్ కమిటి వైస్ ప్రెసిడెంట్ కే.మోహన్, మాజీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ మనమందరం పూలే బాటలో నడవాలని సమాజానికి పిలుపునిచ్చారు. విగ్రహ శ్రీకారకుల్లో ఒకరైన శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, ఎండి. మహమూద్, ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు రవిందర్ రెడ్డి, ప్రశాంత్, సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సీ.జైరాంరెడ్డి, జీఎస్ వేణేంద్రచారి, సభ్యులు రవిందర్, మాజీ ఎంపీటీసీలు భిక్షపతి, రాంచందర్, బీజేపీ నాయకులు బిర్ల సురేశ్, పండిత్ రావు, ఉపాధ్యాయులు రాములు, అంజయ్య, మాణిక్యం, బీసీ ఐక్యవేదిక కుల సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, ఎస్సీ హాస్టల్ మెట్రిన్ జయప్రదరెడ్డి, రాంపాల్, ఎమ్మార్పీఎస్ నర్సింలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముదిరాజ్ నాయకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ అంటే తెలవనోడు రాజీనామా చేయడం అనడం సిగ్గుచేటు





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి రంగారెడ్డి జిల్లా:** జర్నలిస్టుల సమస్యల పట్ల అవగాహన లెనోళ్లు,ఏనాడు యూనియన్ ఆఫీస్ మెట్లు ఎక్కనోళ్లు, యూనియన్ లో సభ్యత్వమే లెనోళ్లు,జిల్లా మహాసభలకు రానోళ్లు నేడు మన టీయూడబ్ల్యూజే యూనియన్ నుండి రాజీనామా చేసి వేరే యూనియన్ లో చేరుతున్నట్లు ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష,కార్యదర్శులు ఎం డి సలీమ్ పాషా,మేకల సత్యనారాయణ,శేరిలింగంపల్లి అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ లు పేర్కొన్నారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వారు యూనియన్ క్రియాశీల వ్యవహరలతో సంబంధం లేని వారు మా యూనియన్ పెరు వాడుకోవడం సరికాదని విమర్శించారు. ఇంతవరకు మన యూనియన్ లో ఏ మీటింగ్ కు రానోళ్లు,మరో యూనియన్ లో జర్నలిస్టుల కోసం ఏమో చేస్తామని ప్రకటించటం వింతగా ఉందని అన్నారు.యూనియన్ అంటే అసలు అవగాహన లెనోళ్లు,మహాసభలు అంటే తెలువనోళ్లు,అధికార మార్పిడి ఎజెండాగా మహాసభలు అని ప్రకటనలు చేసిన వారికి, మరీ ఏ మహాసభలు ఎక్కడ జరిగిన ఎం మార్పిడి జరుగతదో తెలుసుకుంటే బాగుంటుందని హితవు పలికారు.మా యూనియన్ లో నిర్వహించే ఒక మండలం, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సదస్సులు,సభలకు వచ్చేంత మంది కూడా ఆ జిల్లా మీటింగ్ కు రాకున్నా రాజకీయ పార్టీల మాదిరిగా పదింతలు ఎక్కువ చేసి ప్రచారం చేయడం శోచనీయం అని అన్నారు.పాపం జిల్లాలోని ఆయా మండలాల జర్నలిస్టులకు రకరకాలుగా వత్తిడి తెచ్చి,భయపెట్టిన వారు ఆశించిన వారు రాకపోవడంతో ఎటు పాలు పోనీ పరిస్థితి దాపురించిందన్నారు..ఎవరు ఎవరి యూని యన్ లో ఎవరిని ఆహ్వానించారో తెలియని తికమక పరిస్థితి ఆ సమావేశంలో దాపురించింది. టీయూడబ్ల్యూజే ఐజేయూ యూని యన్ లో సదరు జర్నలిస్టులకు సభ్యత్వమే లేదని పేర్కొన్నారు..మా యూనియన్ కు చెందిన ఒక 5 మంది మాత్రమే మా వాట్సాప్ గ్రూపు నుండి లెఫ్ట్ అయ్యారని దానికి వందరెట్లు ఎక్కువ చేసి ప్రచారం చేస్తున్నారన్నారు..దయచేసి అబద్ధపు ప్రచారం మానుకో వాలని, ఒక వేళ పోయినోళ్లు అంత గొప్ప నేతలు అయితే ముందే యూనియన్ నుండి బహిష్కరించే వాళ్ళం అని,మా యూనియన్ గురుంచి మాట్లాడే స్థాయి వాళ్ళది కాదన్నారు.**జర్నలిస్టుల యూనియన్ అంటేనే టీయూడబ్ల్యూజే - ఐజేయూ.** దేశంలో అయిన ఉమ్మడి ఏపీ లో అయిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో అయిన జర్నలిస్టుల గురుంచి పోరాటాలు చేసే,సంక్షేమాలు అందించే, ప్రతి ఒక్క జర్నలిస్టుల బాగోగులు చూసుకునే సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయూ మాత్రమే అని ప్రతి ఒక్కరికి తెలుసని సలీమ్,సత్యనారాయణలు,విజయ్ కుమార్ లు అన్నారు..నాటి నుండి నేటి వరకు విలువలతో కూడిన సంఘం అనేక విజయాలు సాధించిందన్నారు..అక్రిడేషన్ కార్డుల నుండి మొదలుకొని ఇతర అన్ని రకాల ప్రయోజనాలు యూనియన్ పోరాటాల వల్లనే సాధ్యం అయ్యిందని, రాష్ట్రంలో మెజార్టీ వర్కింగ్ జర్నలిస్టులు మా యూనియన్ లోనే ఉండటం గర్వకారణంగా ఉందన్నారు.జిల్లాలోని జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్, జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ముఫైసిల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ల సహకారంతో అకాడమీ తరుపున శిక్షణా తరగతులు, యూనియన్ తరువున ఆరోగ్య శిబిరాలు,క్రీడా పోటీలు నిర్వహించాటానికి కృషి చేస్తున్నాం అని తెలిపారు.యూనియన్ తరుపున జిల్లాలోని జర్నలి స్టులకు 5 లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని ఇప్పటికే కల్పించటం జరిగిందని, మరిన్ని కార్యక్రమాలను అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు. యూనియన్ నుండి ఒకరిద్దరు పోయినంత మాత్రాన నష్టం లేదని,జర్నలిస్టులు అంతా మా పక్షంగానే ఉన్నారన్నారు.

తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక



# బీజేపీది మతాల పేరిట విభజించే కుట్ర

**• షాద్ నగర్‌లో వక్ఫ్ బిల్లు సవరణపై కట్టలు తెంచుకున్న ఆగ్రహం • రోడ్లపైకి వేలాదిగా తరలివచ్చిన ముస్లిం మైనార్టీలు • ముస్లింలకు సంఘీభావం తెలియజేసి ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ • ముస్లింలకు మద్దతుగా నిలుస్తామని ప్రకటించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి • రాజకీయాలకు అతీతంగా ఆందోళన చేసిన ముస్లింలు • డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి • తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వానికి వినతి • బిజెపి నిర్ణయాన్ని ఖండిస్తూ ముస్లిం మహిళల ఆందోళన**

**షాద్ నగర్:** నిర్వహణ కమిటీ సభ్యులుగా అకిబ్ హుస్సేన్, మహమ్మద్ ఉస్మాన్, షేక్ అక్రమ్ లాల, ముతలిప్ జామి, సయ్యద్ సోహెల్, మొహమ్మద్ వహాబ్ సాహిబి, సయ్యద్ సయీద్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ, భారత రాజ్యాంగ పరిరక్షణకై ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో పెద్ద ఎత్తున మైనార్టీ ప్రజలు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు సైతం వఫ్ఫ్ బిల్లు సవరణలు ఖండిస్తూ రోడ్లపైకి వచ్చిన ముస్లిం మైనార్టీలకు తమ మద్దతు తెలియజేశారు. బిజెపి మత కుట్రలు చేస్తుందని విమర్శించారు. పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ ప్రజలు ర్యాలీలు నిర్వహించారు. చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయంలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లు చట్టాన్ని వ్యతిరేకిస్తూప్రతిపక్షాలు సూచించిన పరిగణలోకి తీసుకోకుండా వివాదాస్పదమైన చట్టాన్ని అర్ధరాత్రి సమయంలో మోడీ ప్రభుత్వం ఆమోదింప చేసిందని, ఇందుకోసం పార్లమెంటు ఉభయ సభలను బుల్డోజ్ చేసిందని విమర్శించారు. మైనార్టీలు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న బిజెపి మతం పేరిట విభజించేందుకు స్పష్టమైన ప్రయత్నం చేస్తుందని అన్నారు.విభజించి పాలించు విధానాన్ని అనుసరిస్తూ మైనార్టీ వ్యతిరేక రాజకీయాలను అవలంబిస్తున్నట్లు మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా అక్షేపించారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సమయంలో మైనార్టీలకు సాధికారత కోసం వినియోగిస్తామని బిజెపి నేతలు బూటకపు హామీలు ఇస్తున్నారని అన్నారు. ముస్లింల సంక్షేమం కోసం పెద్దయుత్తున నిధులు ఖర్చు చేస్తామని హామీలు ఇస్తూ మైనార్టీలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలలో ఏమాత్రం నిజస్వరూపం కనిపించడం లేదని, మతతత్వాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ ప్రయోగం ఎన్ని రోజులు చేసినా ప్రయోజనం శూన్యం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు సదర్ ఖాజీ సయ్యద్ ముక్తదీర్ అలీ, మనన్ మొల్సబ్,షబ్బీర్, సయ్యద్ ఇబ్రహీం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సర్వర్ పాషా, జమ్రుద్ ఖాన్, ముబారక్ ఖాన్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), సయ్యద్ అసద్ అలీ, అలీమ్ షాకీబ్, సయ్యద్ ఖదీర్, మసూద్, సయ్యద్ నిజాం ఫయాజ్, అడ్వకేట్ సబియా సుల్తానా, ఆలియా సుల్తానా, యాస్మిన్ ఫాతిమా, ఇస్మాయిల్, మెహముదు బేగం తదితరులు హాజరయ్యారు. నిర్వహణ కమిటీ సభ్యులుగా












అకిబ్ హుస్సేన్, మహమ్మద్ ఉస్మాన్, షేక్ అక్రమ్ లాల, ముతలిప్ జామి, సయ్యద్ సోహెల్, మొహమ్మద్ వహాబ్ సాహిబి, సయ్యద్ సయీద్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన కొనసాగింది



# సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే

**• ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199 జయంతి వేడుకలు: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 11 :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు.శుక్రవారం కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత,మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, తదితరులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1827 సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీ పుట్టిన మహాత్మా జ్యోతిబా పూలే గురించి దాదాపు 198 సంవత్సరాల తర్వాత మాట్లాడుకుంటూ, ఈరోజు ఆయన జయంతి ని ఒక పండగలాగా రాష్ట్రమంతా, దేశమంతా చేసుకుంటున్నామంటే, ఖచ్చితంగా ఆయన సమాజానికి ఎంతో మేలు చేసిన వ్యక్తి అని, అలాంటి మహనీయుని ఆశయాలకు అందరు పునరంకితం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.మహారాష్ట్రలో సతారా జిల్లాలో పుట్టిన ఆయన చిన్నతనంలో తల్లిని కోల్పోవడం, ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించకపోలేని స్థితిలో ఇతరులు సహాయం చేస్తే విద్యను అభ్యసించారన్నారు.200 సంవత్సరాల క్రితం సమాజంలో అప్పుడున్నటువంటి అస్పృశ్యత, అంటరానితనం, వర్ణ వ్యవస్థ లు, స్త్రీ విద్యను అవకాశం లేని పరిస్థితుల్లో సమాజంలో ఒక విప్లవాని తీసుకొని వచ్చారన్నారు.ఇండియాలో సోషల్ రెవల్యూషన్ తీసుకొచ్చిన మొట్టమొదటి వ్యక్తి కాబట్టే, జ్యోతిబా పూలే ను సోషల్ రిఫార్మ్ రెవల్యూషన్ కి ఫాదర్ గా మనమందరం కొనియాడతామన్నారు. కొన్ని కొన్ని వర్గాలకు కొందరికి మాత్రమే ప్రయోజనాలు ఉండడం, మిగతా వారంతా వెనుకబడిపోవడం అటువంటి వాటికి ఆయన కారణాలను వెతికారన్నారు.విద్య, అవగాహన లేకపోవడం అలాగే స్త్రీలు బాగా వెనకబడి ఉండడం ఆయన గమనించి వీటి మీద ప్రత్యేక దృష్టి సారించారన్నారు.విద్య, స్త్రీ విద్య, బాల్య వివాహాల నిర్మూలన కోసం ఆయన ఎంచుకున్న పంథా మొట్టమొదట ఒక సత్యశోధక్ సమాజాన్ని తీసుకొని సత్యాన్ని మీరు శోధించండి సత్యం ఏంటో తెలుసుకోండి సాంఘిక దురాచారాలకు దూరంగా ఉండండి అన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లారన్నారు.సత్యశోధక్ సమాజాన్ని స్థాపించడం, దీనబంధు అంటే పేదలు ఎలా ఉండాలి? ఏం నేర్చుకోవాలి, ఎలా పైకి రావాలి, అని చైతన్యం తెచ్చారన్నారు..ఆయన సతీమణి సావిత్రి బాయి పూలే గారికి చదువు చెప్పించారన్నారు.ఒక స్కూల్ స్థాపించారని, అది దేశంలోనే బాలికలకు సంబంధించి అతిపెద్ద రెండో స్కూల్ అన్నారు.అటువంటి స్కూల్ ని ఆయన స్థాపించి స్త్రీ విద్యకు పాటుపడ్డారన్నారు.ఆయన ఎంచుకున్న పంథా వల్ల తర్వాత చాలామందికి ఆదర్శప్రాయులు అయ్యారన్నారు.వారి అడుగుజాడల్లో నడుస్తూ వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి మనం కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీ , బీసీ ల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా కార్పొరేషన్ లకు బడ్జెట్ ఏర్పాటు చేయడం, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందన్నారు.బిసిలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి పథకముల కింద 508 మందికి రూ. 11.77 కోట్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. జ్యోతిబా పూలే విగ్రహం వద్దే సావిత్రిబాయి పూలే గారి విగ్రహం ఏర్పాటుకు, అలాగే మెట్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. అంబేద్కర్ భవన్ కి సంబంధించి 20 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని, టెండర్లు కూడా అయిపోయి పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయన్నారు.. ఎస్సీ వసతి గృహాలకు 7 కోట్ల రూపాయలు వచ్చిందని, బీసీ వసతి గృహాల మరమ్మతులకు డి ఎం ఎఫ్ నుండి 50 లక్షల రూపాయల వరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఎంపీ గారి నిధుల నుండి కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లో పెండింగ్ లో ఉందని కలెక్టర్ వివరించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుండి బిసి, ఆర్థికంగా వెనుకబడిన వారికి, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి పథకముల కింద 508 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయానికి సంబంధించిన 11 కోట్ల 77 లక్షల 50 వేల రూపాయల చెక్కును కలెక్టర్, కర్నూలు ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కే.ఈ.ప్రభాకర్, రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ విజయ్, బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మురళి,బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, కురువ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరాముడు, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్, వాల్మీకి సంఘం స్టేట్ డైరెక్టర్ సంజమ్మ, రాష్ట్ర దళిత సమైక్య అధ్యక్షుడు శ్రీనివాసులు, వివిధ సంఘాల బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సొంత గూటికి చేరిన మహిళా కాంగ్రెస్ నేత



**గోదావరిఖని, ఏప్రిల్ 11:** పట్టణ మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమ్మెట స్వప్న గత శాసనసభ ఎన్నికల సమయంలో బి ఆర్ ఎస్ రాజకీయ పార్టీలోకి వెళ్ళింది కాలచక్రం తిరిగి ఆమెను తన మాతృపార్టీ కాంగ్రెస్ గూటికి తీసుకువచ్చింది. రామగుండం శాసనసభ్యుడు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ నేతృత్వంలో, నేతల సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీనే నా అసలైన కుటుంబం. పార్టీలోకి తిరిగి రావడం ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు.

## పూలే ఆశయ సాధనకై పునరంకితమవుదాం..

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ నర్సింగ్ యాదవ్**



**పెద్దపల్లి:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ ని ఏర్పాటు చేసి జీవితాంతం అణగారిన వర్గాలకు అధికార ఫలాలు దక్కాలని పోరాడారని,ఆయన ఆశయ సాధన కోసం రాజకీయాల కతీతంగా పాటుపడాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్ అన్నారు.జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్, నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ సంస్థాపక వేడుకల నిర్వహణలో భాగంగా మహనీయుల జయంతి కార్యక్రమాలు చేపట్టామని దాంట్లో భాగంగా పూలే జయంతి వేడుకల్లో బీజేపీ పక్షాన పాల్గొంటున్నామన్నారు. అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలనకు పూలే గొప్ప కృషి చేశారని, నిమ్న వర్గాలకు విద్యను అందించడం ద్వారా అస్పృశ్యతను నివారించవచ్చని, అందరికీ విద్యను పెద్ద ఎత్తున ప్రోత్సాహించరని చెప్పారు. బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపైకి వచ్చిన నాడే జ్యోతిబాపూలే కు నిజమైన నివాళి అని ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన దానికి సార్ధకత చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మ పోచాలు యాదవ్, మొగుడం రమేష్, అడ్వల తిరుపతి, వెంకటేష్, పెద్దోళ్ల ఐలయ్య,కోకన్వీనర్లు కొల్లూరి స్వామి,తీగల అశోక్, కోరుకంటి హరికిషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ కృష్ణయ్యకు ఆత్మీయ సన్మానం..

**కరీంనగర్:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య కు రామగుండం ఎన్ టి పి సి పరిధిలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు విచ్చేసి ఆవిష్కరణ అనంతరం తిరుగు హైద్రాబాద్ ప్రయాణంలో కరీంనగర్లో బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్ నివాసానికి రావడం జరిగింది. బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ ని కలిసి శాలువాతో సత్కరించి పూలే బొకే అందించారు. ఆర్ కృష్ణయ్య జిల్లాలో బీసీ సంఘం బలోపేతానికి తీసుకోవలసినటువంటి చర్యల పైన చర్చించడం జరిగింది. వారితోపాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్ విద్యార్థి సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సంజీవ్ తదితరులు ఉన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
12 ఏప్రిల్ 2025



# అక్రమ కట్టడాల్లో మీ షాడో మీ బంధు వర్గానిదే హవా...

● టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్పల్లి ఏప్రిల్ 11: –** కూకట్ పల్లి నియోజకవర్గం అక్రమ కట్టడాలతో నాశనం కావడానికి కారణం మీరు మీ షాడో నే – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులో యాబై బిల్డింగ్ లు అక్రమ కట్టడాలు అయినాయి దీని మీద డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. విలేఖరులని నిజనిర్ధారణ చేయమని అడిగారు. దీనిపై టీపీసీసీ అధికార ప్రతినిది డా. సత్యం శ్రీరంగం ఓ ప్రకటనలో మాట్లాడుతూ విలేకరుల సోదరులకు, పాత్రికేయ మిత్రులకు నేను కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే 15 వ ఫేస్ గురించి మాట్లాడారు. 15 వ ఫేస్ లో నేను ఇల్లు కట్టుకునే పక్కన ఉన్న హెచ్ఐజి 63 లో కట్టిన బిల్డింగ్ పక్కన కరెంట్ లైన్ 33 కేవీ లైను, 11 కేవీ లైను పోతుంది అక్కడ జరుగుతున్నా నిర్మాణంలో ఒక్క వ్యక్తి చనిపోతే ఎఫ్ఐఆర్ నెంబర్ 1082 / 2024 రికార్డు అయింది. రేపు ఈ అపార్ట్మెంట్ పూర్తి అయిన తరువాత మరో సంఘటనలో ఎవరైనా చనిపోతే ఎమ్మెల్యే బాధ్యత వహిస్తారా ? 15 వ ఫేస్ లో ఒకే బిల్డర్ ఏడూ బిల్డింగ్ లు కడుతున్నారు. అక్కడ నలబై ప్లాట్ లు ఉంటే ఇతను ఒక్కరే ఏడూ బిల్డింగ్ కడుతున్నారు. అంటే ఒక్కొక్క ప్లాట్ లో 11 ఫ్లాట్స్ కడుతున్నారు. ఆఖరికి మీ పరాకాష్ట నా ఇంటి పక్కన ఉన్న హెచ్ఐజి 63, 67 సీజ్ చేసిన అపార్టుమెంట్లను, సీజ్ బ్రేక్ చేసి కట్టారు ఎవ్వరు డబ్బులు వసూలు చేసి కట్టించారో నిగ్గు తేల్చాల్సిందే. అక్రమ కట్టడాల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నది మీ షాడో నే అన్నారు. మీ ఫార్మ్ హౌస్ పాలనలో ఇదే షాడో రెండు వందల బిల్డింగ్ దగ్గర విలేకరుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేసి ఆస్తులు కూడా పెట్టింది మీ షాడో నే. మీరు ఖాళీ ల్యాండ్స్ లో మొక్కలు పెట్టించి, డబ్బాలు పెట్టించి, వైన్స్ లకు సిట్టింగ్స్ లు పెట్టించి నెల నెల అక్రమంగా డబ్బులు వసూలు చేయడం లేదా ? వీటన్నిటికీ బాధ్యత మీదే. హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రతి రోడ్డు లో బండ్లు పోయే పరిస్థితి లేకుండా ఇంత దారుణంగా తయారు కావడానికి నీవు, నీ షాడో నే కారణం. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు ల్యాండ్స్ కాపాడుతుంది మా ప్రజాప్రభుత్వం అని అన్నారు. ఇపుడు ఈ యాబై మంది అపార్టుమెంట్లలో సీజ్ అయిన బిల్డర్లలో ఎవరైనా బిల్డర్లు, కాంట్రాక్టర్లు గా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారా, కూకట్ పల్లి నియోజకవర్గంలో బిల్డర్లు, కాంట్రాక్టర్లు గా ఉన్నది బిఆర్ఎస్ నాయకులు కదా అని అన్నారు. బోయిన్పల్లి నుండి కెపిహెచ్బి వరకు, అల్లాపూర్ నుండి బాలానగర్ వరకు అనేక అక్రమ కట్టడాల్లో మీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు వాళ్ళ బందు వర్గం వారేకదా ? కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరైనా ఉన్నారా ?కాంగ్రెస్ పార్టీ నాయకులకు మీకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎంత మంది వాళ్లు అక్రమ కట్టడాలు కడుతున్నారో, ఎన్ని వాళ్ళ బినామీ పేర్లమీద కడుతున్నారో అన్ని బయటకు తీద్దాం అధికారులకు అప్ప చెబుదాం అన్నారు. ఈ రాష్టంలో బిల్డర్ల ఉసురు పోసుకోవడానికి ప్రధాన కారకులు మీ పెద్ద దొర కేసీఆర్, చిన్న దొర కేటీఆర్ ఎకరానికి నాలుగు లక్షల ఎస్ఎఫ్ టి కి ఎఫ్ఎస్ఐ ఇచ్చి బిల్డర్ల వ్యవస్థను నాశనం చేసారు. కూకట్ పల్లి నియోజకవర్గం నాశనం కావడానికి కారణం మీరు మీ షాడో నే అని అన్నారు.

# బ్రూణ హత్యలు చెట్టరీత్యా నేరము



**తొండూరు ఏప్రిల్ 11:–** మండలం లోని ఇనగలూరు గ్రామం 2వ అంగన్వాడీ కేంద్రం లో లింగ వివక్షత నిర్మూలన చట్టం పై అవగాహన కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమము నకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ ఎడ్యు కేటర్ మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ,మగ మధ్య లింగ వివక్షత సమాజ శ్రేయస్సు కు మంచిది కాదని ,ఆడ పిల్లల పై లింగ వివక్షత దుర్మార్గమని,స్కానింగ్ ద్వారా ఆడ పిల్ల అని తెలుసుకొని భ్రూణ హత్యలకు పాల్పడటం "గర్భస్థ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల ప్రక్రియ నిషేధ చట్టం 1994 ప్రకారము నేరమని తెలిపారు. ఆడ అయిన మగ అయిన ఇద్దరు సమానమనే విషయాన్ని దంపతులు ,సమాజం గుర్తించి సమాన విద్య, సమాన అవకాశాలు కల్పిస్తే ఆడ పిల్లలు కూడా మగ పిల్లల లాగ వృద్ధి చెందుతారని తెలిపారు. అక్రమ భ్రూణ హత్యలు ప్రోత్సహించిన వారికి, చేయించుకున్న వారికి ,చేసిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష ,10 వేల రూపాయల జరిమానా విదించ బడును . అదే రెండ సారి చేసిన యెడల 5 సంవత్సరాల జైలు శిక్ష,50 వేల రూపాయల జరిమానా విడించబడును. గర్భస్రావం చేసి వైద్యుడి వైద్య పట్టా పూర్తిగా రద్దు చేయబడును. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించుకొని లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించడం లో క్రియా శీలక పాత్ర పోషించి ఆడ పిల్లల మనుగడను ప్రోత్సహించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సీ. హెచ్. ఓ శిరీష ,సచివాలయం ఆరోగ్య మిత్ర గౌరీ,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 శాతం వడ్డీ మినహాయింపు ఈ నెలాఖరు వరకు పెంపు: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఏప్రిల్ 11:–** నగరపాలక సంస్థ పరిధిలో ఇంటిపన్నులు మరియు ఖాళీ జాగా పన్నులను చెల్లిస్తే 50 శాతం వడ్డీ మినహాయింపు ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024– 2025 సంవత్సరంలో పెండింగ్ ఉన్న బకాయిలు ఏప్రిల్ 30 వ తేదీ లోపు ఒకేసారి చెల్లించిన యెడల ప్రస్తుతమున్న వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని బకాయిదారులు వినియోగించుకొని తేది. 30–04–2025 లోపు బకాయిలు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడవలెనని కోరారు. సెలవు రోజుల్లో కూడా నగరపాలక సంస్థ నందు కౌంటర్లు పని చేస్తాయని, ప్రజలు బిల్లులు చెల్లించాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

# జిల్లాలో అర్హులందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు

● ప్రజాదర్బార్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 11:** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అనర్హులందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. హౌసింగ్ స్కీమ్ నూతన విధి విధానాల ద్వారా పట్టణ ప్రాంతాలలో ఉన్న వారికి రెండు సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో ఉన్న వారికి మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల వరకు డబ్బులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది.

# నియోజకవర్గంలో అర్హులైన పేద మైనార్టీలందరికీ ప్రభుత్వ పథకాలు

● ఈద్గాలో శాశ్విత నీటి సమస్య పరిష్కారం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 11:–** రాయచోటి నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద మైనార్టీలందరికీ రేషన్ కార్డులు, ఇల్లు, పెన్షన్ లు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణం, పాత రాయచోటిలోని పాత ఈద్గా నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరుకు మోటార్ బిగించి ఈద్గాలో నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో కెల్లా రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువ మంది మైనార్టీ సోదరులు నివసిస్తున్నారని ఇలాంటి మన రాయచోటి నియోజకవర్గంలోని మైనార్టీలందరికీ ప్రభుత్వపరంగా అందాల్సిన పథకాలన్నీ వారి ముంగిటకు తీసుకెళ్లి మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అతి పురాతనమైన ఈద్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. రాయచోటి పట్టణంలో 75 నుంచి 80 శాతం మంది ముస్లింలు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలన్నీ వారికి అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో అర్హులైన పేదలకు ఎవరికి ఇల్లు దక్కలేదని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరు ఇల్లు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిజమైన పేదలందరికీ ఈ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల సమస్య కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. చిన్నమండెం హెడ్ క్వార్టర్ నందు ఉన్న పాత మసీదు నందు చిన్న ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వచ్చే మే, జూన్ మాసంలో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు మంత్రి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రాయచోటి నియోజకవర్గంలోని హిందూ, ముస్లింలు కలిసిమెలిసి జీవించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం ఈద్గానందు మంత్రి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రీ సర్వేలో తప్పులు చేయకండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు ఏప్రిల్ 11:–** అసైన్మెంట్, 22 ఏ, అలియనే షన్, ల్యాండ్ రెగ్యులేషన్, ఇనామ్, రీ సర్వే తదితర అంశాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై తగు సూచనలను క్రోడీకరించి రాష్ట్ర స్థాయికి పంపుతామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో రెవెన్యూ అంశాలపై వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ లోజాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, డిఆర్వో, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు, వి ఆర్వో లు పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న భూసంబంధిత సమస్యలపై డివిజన్ వారీగా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రక రకాల భూ సమస్యలు ఉంటాయని, కొన్ని సమస్యలకు సంబంధించి నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి సమస్యలు, సూచనలు ఏవైనా ఉంటే వాటి వివరాలతో గ్రామాల వారీగా తయారుచేసి 14 వ తేదీ లోపు తమకు పంపాలని, వీటిని సీసీఎల్ఎ కు పంపుతామని ఆర్డీవోలు, తహసీల్దార్ లను ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఈ అంశంపై చర్చించి తగిన ఆదేశాలు జారీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. చాలా మందికి భూమి సర్వస్వం అని, దాని మీదే వారి జీవితాలు ఆధారపడి ఉంటాయన్న విషయం రెవెన్యూ అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. అదే పరిస్థితి మనకు వస్తే ఎలా ఉంటుంది అని ఆలోచించుకోవాలన్నారు. మన పరిధిలో అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తే, ఎంతో మేలు చేసిన వారమవుతామని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రీ సర్వేలో తప్పులు చేయకూడదని కలెక్టర్ రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఇందుకు సంబంధించి ఎస్ ఓ పి తో పాటు ఎఫ్ ఎ క్యూబ్( తరచు అడిగే ప్రశ్నలు) ను చదువుకోవాలని రీ సర్వే డిటి లను ఆదేశించారు. రీసర్వ్ కి వెళ్లేముందు రికార్డును వెరిఫై చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్ ఎస్ ఆర్, అడంగల్, 1బి లను గురించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ వివరాలు ఎక్కడ నుండి వస్తాయో వివరించారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్వేర్ ను తాను నాలుగేళ్ళు కష్టపడి తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ఆర్డీవోలు రెవెన్యూ అంశాలపై పూర్తి అవగాహన పెంచుకుని, తహసీల్దార్లకు, విఆర్వోలకు సర్వేయర్లకు, డిటిలకు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు వర్క్ షాప్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్ డి ఓ లు సందీప్ కుమార్, భరత్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు



**ఒంటిమిట్ట ఏప్రిల్ 11:–** ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు రూ. 6.60 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలు పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు విరాళంగా అందించారు. నూతనంగా 7 కేజీల బంగారంతో తయారు చేసిన 3 స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు అనంతరం స్వామి, అమ్మవార్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, కిరీటాలను సీతారామ లక్ష్మణులకు అలంకరించారు.

# వైభవంగా అయ్యప్పస్వామి జన్మదినోత్సవ వేడుకలు



**పులివెందుల ఏప్రిల్ 11:–** పట్టణంలోని కోతి సమాధి సమీపంలో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకుడు, గురుస్వామి వెంకట్రామిరెడ్డి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శు క్రవారం తెల్లవారుజామున 5గంటల నుండి పంచామృతాభిషేకంతోపాటు తోమాల అలంకరణ, విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తిని మహా కుంభ నివేదన సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. సాయంత్రం 6గంటలకు భక్తిశ్రద్ధలతో స్వామియే శరణం, అయ్యప్ప స్వామి శరణం అంటూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు.


# సీతా రాముల కళ్యాణంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 11:–** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం సంబేపల్లి మండలం, ప్రకాష్ నగర్ లోని రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సంబేపల్లి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు

# ఇంటి పన్ను మరియు కాళీ జాగా పనులపై 5% రాయితీ.

**పులివెందుల టౌన్ ఏప్రిల్ 11:–** పులివెందుల పుర పాలక సంఘం నందు ఇంటి పన్నులు వసూలు కోసం పురపాలక సంఘ కమిషనర్ రాముడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు సచివాలయ కార్యదర్శిలు నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ డి రాముడు మాట్లాడుతు 2025– 26 సంవత్సరముగాను మీరు చెల్లించవలసిన ఇంటి పనులు మరియు ఖాళీ జాగా పన్నులు ఏక మొత్తంలో చెల్లించి ఫైవ్ పర్సెంట్ రాయితీ పొందుటకు జీవో నెంబర్ 267 ప్రకారం ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అలాగే పాత బకాయిలు చెల్లించేవారు వడ్డీలో 50% రాయితీ వర్తిస్తుందని చెప్పారు. 30–04–25 లోగా పాత బకాయిలు, చెల్లించాలని పేర్కొన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి




**యాడికి ఏప్రిల్ 11 :-** తాడిపత్రి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే తాడిపత్రి పట్టణం నందు మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే గారుభారతదేశ సామాజిక కుల వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని అందరికీ సామాజిక న్యాయం అందాలని అంటరానితనం మూఢనమ్మకాల పైన యుద్ధం చేసి ఇలాంటి రుగ్మతలను తరిమికొట్టాలంటే విద్య ను అందరికీ అందించాలని మొదటగా మహిళలు అక్షరాస్యత సాధించాలని తన భార్య శ్రీమతి సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి సమాజంలో మహిళలకు కూడా విద్య అందాలని పోరాడిన మొదటి సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని జయంతి కార్యక్రమం నీ ఉద్దేశించి మాట్లాడడం జరిగింది అనంతరం పూలమాల వేసి198వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగినది. పాల్గొన్న వారు ఎంపీ పుల్లయ్యమాదిగ ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజకవర్గం కో ఇంచార్జ్, పి రాజారత్నం మాదిగ ఎమ్మార్పీఎస్తాడిపత్రి పట్టణ అధ్యక్షులు, డి శివుడు మాదిగ ఎమ్మార్పీఎస్తాడిపత్రిపట్టణ ప్రధాన కార్యదర్శి, రాజకుల్లాయప్పమాదిగ ఎమ్మార్పీ ఎస్ తాడిపత్రి నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్, కొండ శివయ్య మాదిగ,శ్రీరాములు మాదిగ , ఆంజనేయులు మాదిగ బి.జె.పి. నాయకులు, రాంబాబు మాదిగ బి.జె.పి. నాయకులు, రామకృష్ణ నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, వై.శంకర్ మాదిగ ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా టిడిఆర్ బాండ్ల ప్రక్రియ జరగాలి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఏప్రిల్ 11:-** టిడిఆర్ బాండ్ల ఆన్లైన్ రిజిస్ట్రేషన్, నమోదు, తదితర అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ బాండ్ల మేళాను శు క్రవారం సాయంత్రం కమిషనర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఆన్లైన్ అయ్యాయి? ఎవరెవరి దరఖాస్తులు ఏ స్టేజ్ లో ఉన్నాయని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దరఖాస్తుల నమోదు ప్రక్రియా ఆలస్యం అవుతోందని అన్నారు. ఆయా మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించిన అధికారులు ప్రజలకు ఫోన్ చేసి వారి వివరాలు స్వయంగా సేకరించాలని ఆదేశించారు. సెలవు రోజుల్లో కూడా ఉండి ఆన్లైన్ చేయించాలని అన్నారు. ఈ నెల 20 వ తేదీ లోపు అన్ని టిడిఆర్ బాండ్లు గిఫ్ట్ డీడ్ స్టేజ్ కు రావాలని, అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.సి.పి. మహాపాత్ర, ఏ సి పి లు బాలాజి, మూర్తి, టిపిబిఓ లు, రోడ్డు ఇంచార్జులు, సెక్రటరీలు ఉన్నారు.

## గుడి స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడండి



**కడప ఏప్రిల్ 11:-** కడప 45 డివిజన్ భగత్ సింగ్ నగర్ గవర్నమెంట్ బడి పక్కన గుడి అనే నినాదంతో 2022 సంవత్సరం నుండి అనేక ద పాలుగా గుడి నిర్మాణాన్ని మరియు విగ్రహాలను భగత్ సింగ్ నగర్ వాసులు నిర్మించి ప్రతిష్ట చేశారు. అందులో మాజీ సిపిఎం నాయకులు పాపిరెడ్డి మరియు నారాయణరెడ్డి వారి భార్య పద్మమ్మ అందరూ కలిసి దేవుని స్థలాన్ని కబ్జా చెయ్యాలని ఉద్దేశంతో మా దగ్గర గవర్నమెంట్ ఇచ్చిన పట్టా ఉందని అక్కడి ప్రజలను పోలీసులతో గత 2017 సంవత్సరము నాడు తాలూకా ఎస్ఐ రాజ రాజేశ్వర్ రెడ్డితో పాపిరెడ్డి కుమ్మక్కై రాములవారి భక్తులతో విశిక్షణారహితంగా ప్రవర్తించి ఆరోజు పాపిరెడ్డి నాది ఈ స్థలం అని అడ్డుకున్నాడు. పద్మమ్మ భర్త నారాయణరెడ్డి ఈ స్థలం నాకు పట్టా ఇచ్చినారని ఆ పట్టాను రిజిస్టర్ కూడా చేయించినారు. అదే ఆరోజు 2017 లో పద్మమ్మ గాని తన భర్త నారాయణ రెడ్డి రాలేదు. అందులో భాగంగా ఆ స్థలానికి నాకు ఎటువంటి సంబంధం లేదని చెప్పియున్నారు. అదే క్రమంలో నగరపాల సంస్థకు సిపిఎం అఖిలపక్ష నాయకులందరూ పాపిడితో సహా ఈ స్థలాన్ని సుందరయ్య గ్రంథాలయంగా ఏర్పాటు చేయాలని అంగీకరించారు. అదే క్రమంలో పద్మమ్మకు బద్వేల్ యందు మరొకటి %ణ% ఫారం కూడా పొంది యున్నారు. అదేవిధంగా నబి కోట కొమ్మర వీధిలోని సిపిఎం పార్టీ కార్యాలయానికి అని చెప్పి అదే స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో మేస్త్రి గా పనిచేస్తున్న వారికి దాదాపు 56 లక్షలకు అమ్మడం జరిగినది. పద్మమ్మ భర్త నారాయణరెడ్డి కి మరెన్నో స్థలాలు ఆస్తులు కలవు. కావున ఆఫీసర్లు మరియు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి జిల్లా టిడిపి అధ్యక్షునికి రెడ్డప్ప రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి గారికి ఆ స్థలానికి సంబంధించిన క్లియరెన్స్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాము ఇది రాముల వారి భక్తులకు మనోవేదన కలిగించకుండా సహకరించవలసిందిగా భగత్ సింగ్ నగర వాసుల విజ్ఞప్తి

## బత్యాల కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ సీఎం



**రాజంపేట ఏప్రిల్ 11:-** మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు కుమార్తె మాధురి వివాహ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు ,మంత్రులు, అధికారులు అనధికారులతో పాటు పెద్ద ఎత్తున బత్యాల అభిమానులు బంధువులు, పార్టీలకతీతంగా ప్రజలు స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చి నూతన దంపతులను ఆశీర్వదించి ఫోటోలు దిగారు. అనంతరం భత్యాల ఇచ్చిన విందు లో పాల్గొన్నారు. వివాహ వేడుకలకు విచ్చేసిన మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లతోపాటు ఎమ్మెల్యేలకు ప్రముఖులకు బత్యాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది.

## శ్రీ సీతారాముల కల్యాణంలో శ్రీరామ గానామృతంతో మైమరిచిన భక్తులు





**ఒంటిమిట్ట ఏప్రిల్ 11:-** ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు బెంగూళూరుకు చెందిన స్ఫూర్తి రావు ఆలపించిన శ్రీరామ గానామృతంతో భక్తులు తన్మయత్వం చెందారు. అంతకుముందు తిరుపతి ఎస్వీ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు " శ్రీరామ వైభవం " పై నృత్య రూపకం ప్రదర్శించారు. ఇందలో విశ్వమిత్ర మహర్షి యాగ రక్షణార్థం రామలక్ష్మణులను ఆశ్రమానికి తీసుకువెళ్ళడం, అక్కడ రాక్షసులను సంహరించడం ప్రదర్శించారు. అనంతరం సీతా రాముల కల్యాణం కథను చక్కగా భక్తి భావంతో ప్రదర్శించిన తీరు చూపరులను ఆకట్టుకున్నది. " రామరామ జయ రామ...." కీర్తనకు డప్పు, చక్క భజనలతో సాంప్రదాయ జానపద నృత్యం ఎంతగానో అలరించాయి.అనంతరం రాత్రి 8.30 గంటలకు శ్రీరామనామ భజనామృతంతో కల్యాణోత్సవం ముగిసింది.

## తండ్రిని దూషించాడని గురువయ్య అనే వ్యక్తిపై హత్యాయత్నం

- దాడి చేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన గాయపడిన వ్యక్తి తండ్రి షేక్షావల్లి



**వేముల ఏప్రిల్ 11:-** వేముల మండలంలోని స్థానిక తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గురువయ్యను కొండ్రెడ్డిపల్లె కు చెందిన వర్ర లక్ష్మీ రెడ్డి కుమారుడు వర్ర హేమంత్ కుమార్ రెడ్డి హత్యాయత్నం చేసినట్లు గురవయ్య తండ్రి షేక్షావల్లి తెలిపారు. షేక్షావలి తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో గురువయ్య తుమ్మలపల్లెలోని తన నివాసం వద్ద ఉండగా కొండ్రేడ్డి పల్లె గ్రామానికి చెందిన వర్రా హేమంత్ కుమార్ రెడ్డి వచ్చి నేను వేముల కానిస్టేబుల్ నీ మీద ఫిర్యాదు వచ్చింది స్టేషన్ కు రా అని బైక్ పై తీసుకొని వెళ్లి పులివెందుల - కడప ప్రధాన రహదారిలోని కుప్పగుట్ట పల్లె దారివైపు బైక్ తీసుకొని పోయి రాడ్ తో దాడి చేసి మా నాయన తిడతావా ఎంత ధైర్యం నీకు రా చంపుతా నా కొడకా అని దాడి చేసినట్లు గాయపడిన గురవయ్య తెలిపాడని షేక్షావలి తెలిపారు. గురువయ్య దాడి విషయం తెలుసుకున్న గురవయ్య భార్య మరికొందరితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని గురవయ్యను చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురం కు తరలించినట్లు సేక్షవల్లి తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసులను సంప్రదించగా గురువయ్య పై కొండ్రేడ్డి పల్లె గ్రామానికి చెందిన వర్రా హేమంత్ కుమార్ దాడి చేసి హత్యాయత్నం చేసినట్లు షేక్షావల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి: టీచర్ పరిమళ జ్యోతి



**కాశినాయన ఏప్రిల్ 11:-** తరగతి గదిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చదువు చెప్పడంలో బహుముఖ ప్రజ్ఞాశాలి పరిమళ జ్యోతి. ఈమె కాశినాయన మండలం లోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో యస్.జి.టీ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆట పాటలు, డిజిటల్ బోధన, బోధనోపకరణాలు సందర్భోచితంగా ఉపయోగించి విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి కృషి చేయడమే ఆమె ప్రత్యేకత. ఈమె భర్త రవి ప్రసాద్ కాశినాయన మండలం లోని గొంటువారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె 2011 నుండి 2021 వరకు కాశినాయన మండలంలోని బాలరాజుపల్లె ప్రాథమిక పాఠశాలలో యస్.జి.టిగా పది సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. తన బోధనా పటిమతో అటు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మండల, జిల్లా స్థాయి అధికారుల ప్రశంసలు కూడా పొందారు. మండల స్థాయిలో విద్యార్థులకు జరిగే వివిధ రకాల పోటీలలో పరిమళ జ్యోతి వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు అనేక పర్యాయాలు విజయం సాధించి ప్రశంసలు పొందారు. అలాగే ఆమె ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలలో రెడ్డికొట్టాల విద్యార్థులు పాల్గొని బహుమానాలతో పాటు జిల్లా అధికారుల ప్రశంసలు పొందారు. ఆమె పాఠాలు చెప్పే తరగతి గది అద్భుతంగా తయారు చేసిన వివిధ రకాల బోధనోపకరణాలతో అలంకరింపబడి ఉంటుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తరగతి గదిలో అడుగుపెడితే అక్కడి వాతావరణానికి మంత్రముగ్ధుల వడమే కాకుండా కాసేపు వారు కూడా విద్యార్థులై అక్కడి టి.ఎల్.యం పరిశీలించి సంబరపడి పోతుంటారు. 2017లో కాశినాయన మండలంలో రెండు పాఠశాలలు ఆనంద లహరి అభ్యసన పాఠశాలలుగా ఎంపిక కాగా అందులో ఒకటి పరిమళ జ్యోతి పనిచేసే బాలరాజుపల్లె ప్రాథమిక పాఠశాల కావడం విశేషం. 2021లో కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీపై వచ్చినప్పటి నుండి అక్కడి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ విద్యార్థుల, ఉపాధ్యాయుల, గ్రామస్తుల, జిల్లా స్థాయి అధికారుల ప్రశంసలు పొందుతున్నారు. మండల స్థాయి స్వర్ణాంధ్ర 2047 వక్తృత్వపు పోటీలలో రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని జి. వహీద మండల స్థాయిలో విజేతగా నిలిచి జిల్లా స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి నాటి డి.ఈ.ఓ అనురాధ విద్యార్థులతో పాటు గైడ్ టీచర్గా వ్యవహరించిన పరిమళ జ్యోతిని అభినందించారు. ఈ ఏడాది మండల స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో రెడ్డికొట్టాల విద్యార్థులు రేష్మ బి, అభినిష లు పరిమళ జ్యోతి పర్యవేక్షణలో తయారుచేసిన ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచింది. కడపలో జరిగిన ఎఫ్.ఎం.ఎన్ శిక్షణలో ఈబడి పై కవిత రాసినందుకు పరిమళ జ్యోతికి బ్రాంజ్ మెడల్ లభించింది. 2025 జాతీయ సైన్స్ డే వేడుకలలో పరిమళ జ్యోతి పర్యవేక్షణలో విద్యార్థులు తయారుచేసిన పలు ప్రాజెక్టులను ఏ.ఏ.ఎం.ఓ విజయభాస్కర్, ఏ.ఎం.ఓ వీరేంద్ర, ఎం.ఈ.ఓ నిర్మల పరిశీలించి పరిమళజ్యోతి కృషిని అభినందించారు. ఇలాంటి ఉపాధ్యాయురాలు విద్యా శాఖలో అరుదుగా ఉంటారంటూ కొనియాడారు. వివిధ ప్రాజెక్టులను విద్యార్థులు ఆంగ్లంలో వివరించడం అద్భుతంగా ఉందంటూ ప్రశంసించి ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు పాఠశాలకు సైతం బహుమతులను ఏ.ఎం.ఓ వీరేంద్ర అందజేశారు. అమెరికాలో నివాసముంటున్న ప్రవాస భారతీయులు డాక్టర్ ఫణి రాజకుమార్ గత ఏడాది రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పరిమళ జ్యోతి బోధనను పరిశీలించి ఇలాంటి ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారంటూ ప్రశంసించారు. రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబు, ఉపాధ్యాయుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ లు మాట్లాడుతూ పరిమళ జ్యోతి లాంటి ప్రతిభ కలిగిన టీచర్ తాము పనిచేస్తున్న పాఠశాలలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. విద్యారంగానికి ఆమె అందిస్తున్న సేవలు ప్రశంసనీయమంటూ కొనియాడారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు

**ఉరవకొండ ఏప్రిల్ 11:-** అనంతపురం జిల్లా పరిషత్ ఆవరణంలో జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథి గా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్., ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ,వెనుకబడిన తరగతుల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణరథంపై శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామి కటాక్షం



**తిరుమల ఏప్రిల్ 11:-** తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల్లో భాగంగా రెండవరోజైన శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తిరుమాడ వీధుల్లో స్వర్ణరథంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు.ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 10 గంటల నడుమ అత్యంత వైభవంగా సాగిన స్వర్ణరథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని గోవిందనామాలు జపిస్తూ రథాన్ని లాగారు.స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ, భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముక్కంటేశ్వరా స్వామీ దర్శనంలో కనుమూరు రఘు రామకృష్ణం రాజు



**శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ రఘు రామకృష్ణం రాజు ఉదయం తన కుటుంబ సభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి ఆలయంలో రాహువు కేతువు పూజలు చేసుకోవడం జరిగినది. అనంతరం ఆయనకు వేదపండితులు ఘనంగా ఆశీర్వాదం చేసి దేవస్థాన శేషవస్త్రం తో పాటు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి నేతలు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, వినోద్ బాలాజీ, కుమార్, గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు

## 12న మండలంలో విద్యుత్ కోత

### - విద్యుత్ అధికారులు




**సిరివెళ్ల ఏప్రిల్ 11 :-** మండల వ్యాప్తంగా ఈనెల 12వ తేదీన శనివారం విద్యుత్ కోత ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకట నలో తెలిపారు. నంద్యాల 220 కె వి ఏ సబస్టేషన్, ఆళ్లగడ్డ 132 కె వి ఏ సబ్ స్టేషన్లలో విద్యుత్ మరమ్మ త్తుల కారణంగా వ్యవసాయ రంగానికి శు క్రవారం రాత్రి నుండి విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 3 గంటలవరకు సింగల్ ఫేస్ సప్లై కూడా ఉండ దని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని విద్యుత్ అధికారులు తెలిపారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం, 12 ఏప్రిల్ 2025



# అల్గునూర్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా...

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**





**కరీంనగర్,ఏప్రిల్11:** అల్గునూర్ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో రూ. 105 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు ఆయన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ఇప్పటికే అల్గునూరు గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా గ్రామ అవసరాలు తీర్చి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానన్నారు. నియోజకవర్గ నిధులతోనే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఇక్కడ చేపట్టే పనులతో అల్గునూరు శకవేగంగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోగల ఈ గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా వివిధ పనుల నిమిత్తం ఇప్పటికే కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,కంది లక్ష్మీనారాయణరెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్. కంది అశోక్ రెడ్డి,ఎల్లారెడ్డి, కొమ్ము శ్రీనివాస్,అనోహర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబలి వితరణ కేంద్రం ప్రారంభం..




**కరీంనగర్,ఏప్రిల్11:** కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయి ఆధ్వర్యంలో కమాన్ కూడలి వద్ద "అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి అంబలి కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ జిల్లా అధ్యక్షులు కన్నా కృష్ణ, 48వ డివిజన్ కార్పొరేటర్ దుర్శెట్టి అనూప్ కుమార్ లు హాజరై అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తనకు సాయి కృష్ణ మాట్లాడుతూ వేసవికాలం ముగిసే వరకు సుమారు ప్రతిరోజు 500 మందికి ఉదయం 9:00 గంటల నుంచి అంబలి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎండ తాకిడి వల్ల తలెత్తే సమస్యలో కొంతమేర ఉపశమనం కలిగేలా,ఆరోగ్య రీత్యా అంబలి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నందున ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పట్టణ మహిళా సంఘం రావికంటి భాగ్యలక్ష్మి ,జిల్లా అధ్యక్షురాలు చకిలం స్వప్న,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కన్న సాయి, కోశాధికారి సూరజ్ అదనపు ప్రధాన కార్యదర్శి గంప వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆకాష్,రాహుల్, రాజేష్, కార్యదర్శి సాయి కృష్ణ, ప్రమోద్,యశ్వంత్,సాయి యువజన సంఘం సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిభాపూలే ఆలోచనలతోనే భారతదేశం నిర్మించబడింది..

**● పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11:** మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ ఇతర ముఖ్య నేతలు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద గల పూలే విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి, వారి జీవితాల్లో వెలుగు నింపిన మహాత్మా జ్యోతి భాపూలే ఆలోచనలతో ఈ భారత దేశం నిర్మించబడింది.భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సైతం మహాత్మ జ్యోతిబాపూలే నా గురువు అని, వారే నాకు ఆదర్శం అని పేర్కొన్నారు అంటే పూలే ఘన చరిత్ర ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.అక్షరాస్యత మహిళలు అణిచివేతకు గురవుతున్న కాలంలో రాత్రి బడులు స్థాపించి మహిళా పాఠశాలలు నెలకొల్పి విద్యా ప్రధానం చేసి మహాత్మునిగా కీర్తించబడినారు, వారి ఆశయాల సాధన కోసం వారు కన్న కలల సామ్రాజ్యాన్ని స్థాపించడం కోసం దేశంలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరుతున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, మల్లికార్జున రాజేందర్, మల్యాల సుజిత్ కుమార్, కల్వల రామ్ చందర్, నిహాల్ అహ్మద్, ఎలగందుల మల్లేశం, మునిగంటి అనిల్,దన్నాసింగ్,బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, అహ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, వంగల విద్యాసాగర్, మాదాసు శ్రీనివాస్, కోడూరు రవీందర్ గౌడ్,మంద మహేష్,మారంపల్లి లక్ష్మీనారాయణ,ఇమ్రాన్,కుంభాల రాజకుమార్,నెల్లి నరేష్,పొలాస వాసు,స్వప్న శ్రీ,శిల్ప, నేతరి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.




# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం...

**● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**




**కరీంనగర్,ఏప్రిల్11:** మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పూలే జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం రోజున కరీంనగర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పూలే త్యాగాలను, సమాజానికి సేవలను గంగాడి కృష్ణారెడ్డి గుర్తుచేసుకొని మాట్లాడారు.

సామాన్యుడిగా మొదలై, సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. అంటరానితనం , కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని, సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనార్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని గంగా డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్,పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు, జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, మాజీ కార్పొరేటర్లు కొండపల్లి సతీష్ చొప్పరి జయశ్రీ,బండ రమణారెడ్డి,శివకుమార్ ఓబీసీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,చిట్టిబాబు, మండల అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, బండారి గాయత్రి, బీజేపీనాయకులు పేరుక శ్రవణ్, సోమిడి వేణు,ఈసపల్లి మహేష్ తిరుపతి వేణు సత్యం , రమేష్ వంశి సతీష్ శ్రీనివాస్ సంపత్ పటేల్ రవి శ్రీకాంత్ అరవింద్, భరత్, అనుదీప్, ప్రసాద్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

**● కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**






**మానకొండూర్,ఏప్రిల్11:** పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 143 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. పేదలకు అండగా ఉంటూ వారి కోసం అనేక పథకాల ద్వారా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తున్నదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఇస్తున్న ఆర్థిక సహాయాలు వారి అవసరాలను కొంత మేరకు తీర్చగలుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, కోండ్ర సురేష్, కనకం అశోక్,ఇర్ఫాన్,బండి మల్లేషం,రెవెన్ ఇన్ స్పెక్టర్ కె.రాములు, జూనియర్ అసిస్టెంట్లు మహ్మద్ అజహర్, శారద, నాగరాణి, రికార్డు అసిస్టెంట్లు వీరేందర్, బాపుదేవ్ పాల్గొన్నారు.

# 607 లబ్ధిదారులకు రూ.6.07 కోట్ల చెక్కుల పంపిణీ...

**● తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పని కాంగ్రెస్ ప్రభుత్వం**

**● హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘాటు విమర్శలు...**



**హుజూరాబాద్,ఏప్రిల్11:** హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలోహుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకురూ.6,07,70,412 విలువగల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులనుహుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారు స్వయంగా పంపిణీ చేశారు.వివరాల ప్రకారం:-హుజురాబాద్ మండలం (167) చెక్కులు,జమ్మికుంట మండలం (233) చెక్కులు,వీణవంక మండలం (145) చెక్కులు,ఇల్లందకుంట మండలం (62) చెక్కులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పటికీ ఒక్క గ్రామానికైనా ఇచ్చిందా?" అని సూటిగా ప్రశ్నించారు.ప్రజలను మోసం చేస్తూ, అమలు చేయని




హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే,"తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ఈరోజు ప్రజలకు ఊరట ఇస్తున్నాయి.కానీ వాటినే నిలిపివేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై విరోధాన్ని చూపుతోంది.కేసీఆర్ మీద కోపం ఉంటే పథకాల పేర్లు మార్చండి కానీ ప్రజలకు మేలు చేసే పథకాల్ని మాత్రం కొనసాగించండి" అని హితవు పలికారు."ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్ వంటి జనహిత పథకాలు కూడా నిలిపివేయడం దారుణం" అని ఎద్దేవా చేశారు.ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కమిషన్లకు కేంద్రంగా రాష్ట్ర పరిపాలన నడుస్తోందని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పీఎస్సిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్,వీణవంక పీఎస్సిఎస్ చైర్మన్ విజయ్ భాస్కర్,జమ్మికుంట మార్కెట్ చైర్మన్ స్వప్న సదానందం, తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు.




# గ్రామ గ్రామాన మాదిగలు సంబరాలు చేసుకోవాలి

**- మాట నిలబెట్టుకున్న మాదిగల పెద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**- మాదిగ జె ఎ సి చైర్మన్ పిడమర్తి రవి**

**హనుమకొండ, ఏప్రిల్ 11:**మాదిగల రిజర్వేషన్ గవర్నర్ ఆమోదం తో నేపథ్యాన్ని పురస్కరించుకుని, మాదిగ సామాజిక వర్గం గ్రామ గ్రామాన సంబరాలు జరుపుకోవాలని మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఫాతిమా నగర్ లో మదర్ థెరిసా విగ్రహం దగ్గర ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప మనసున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని మాదిగల పక్షపాతి అని మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం హనుమకొండ ఫాతిమా నగర్చేరుకున్న మాదిగ జె ఎ సి చైర్మన్ పిడమర్తి రవి మాదిగ ను మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ.. మాదిగ సామాజిక కుటుంబాలలో వెలుగు నింపిన మహానుభావుడు సీఎం రేవంత్ రెడ్డి అని, 9% రిజర్వేషన్ అమలు చేయడం గవర్నర్ సంతకం చేయడం అభినందనీయం అన్నారు. అందుకే గ్రామ స్థాయి నుండి పట్టణాలలో కూడా వాడవాడల్లో సంబురాలు జరుపుకోవాలని స్వీట్లు పంపిణీ చేశారు.కాడపాక రాజేందర్, మంద ఆరోగ్యం, వసంత రావు,నక్క మహేష్, మీసాల మహేష్, సుభాష్ శ్రీను,రఘురామ్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతాపురం శాంతికి నిదర్శనం

**- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై రైతులు చూపుతున్న అభిమానం**

**- వడ్ల రాశులపై వారి పేర్లు నిదర్శనం**

**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 11:** కాంగ్రెస్ పార్టీ అంటే రైతులకు ఎనలేని అభిమానం. కొన్ని చీడపురుగులు చేస్తున్నాయి పార్టీని అవమానం?. రైతులు పండించిన వారి ధాన్యం రాశి కుప్పల పైన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి పేర్లను రాసి అభిమానాన్ని చాటుకున్నారు. శాంతిపురం అంటే శాంతికి నిలయంగా పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామానికి చెందిన రైతు గాదరి రామయ్య ఓ వినూత్న రీతిలో సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యేయశస్విని రెడ్డి వీరికి కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో సాగు చేసిన ధాన్యం రాశిపై రంగులతో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అని పదాలను రాసి పక్కన త్రివర్ణపతాక శైలిలో అలంకరించి ప్రజల్లో ఆకర్షణీయంగా నిలిచారు శాంతాపురం రైతు గాదరి రామయ్య.ఈ చర్యతో రైతు రామయ్య ప్రభుత్వ పాలనపై, ముఖ్యంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీసుకున్న వేగవంతమైన చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రైతులకు అందుతున్న మద్దతు ధర, విధానాలు తమకు పెద్ద ఆదరణగా నిలుస్తున్నా యని, అలాగే స్థానిక ఎమ్మెల్యే ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ వినూత్న కృతజ్ఞతాభివ్యక్తి ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తులు, ఇతర రైతులు ఈ చర్యను ప్రశంసిస్తూ, ఇదే విధంగా ప్రభుత్వానికి తమ అభినందనలు తెలియజేయాలని భావిస్తు న్నారు.ఇది ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్న దానికి మరొక నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు.



# కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు– అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయి లో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి.

ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్ప డంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది.

దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపి న న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్ఐఎ చేసిన కృషి సాహసపో పేతమైనదని చెప్పాలి.


ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భార త్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివ రాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

# తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం



- మోడీ దౌత్య విజయానికి ప్రతీక
- ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుస రిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత ప్రక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోదీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.



## యూపిలో భాకీ వర్షాలతో అతలాకుతలం

- 22మంది మృతి చెందినట్లు వెల్లడి
- సాయం ప్రకటించిన సిఎం యోగి

**లక్నో,ఏప్రిల్11:** ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఝూజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్య మంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటు–ంబాలకు నాలుగు లక్షల రూ.లు పరిహారాన్ని ప్రకటించారు.

# నేడు హనుమాన్ జయంతి

- కొండగట్టులో ప్రత్యేక పూజలు

**జగిత్యాల,ఏప్రిల్11:** శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది.ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమత్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్ధ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్ధ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్దలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి. అలాగే నివారించాల్సిన పద్ధతులు కూడా ఉన్నాయి. దృక్ పంచాంగం ప్రకారం చైత్ర మాసం పౌర్ణమి తిథి శనివారం, ఏప్రిల్ 12వ తేదీ హనుమంతుడి జయంతిని పౌర్ణమి రోజు జరుపుకోనున్నారు. హిందూ మతంలో ముఖ్యమైన పంగడ కనుక చాలా మంది ఈ రోజు ఉపవాసం ఉంటారు. హనుమంతుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో పుజిస్తారు.



# రెగ్యులర్ కెప్టెన్‌గా ధోనీ బరిలోకి...

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ గా ఎంఎస్ ధోనీ నియమితులైన సంగతి తెలిసిందే. మోచేతి గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో చెన్నై అంతంతమాత్రంగానే ఆడుతోంది. అటు బౌలర్ల వైఫల్యంతోపాటు, ఇటు మిడిలార్డర్ విఫలం కావడం, వేగంగా పరుగులు సాధించలేక పోవడం ఆ జట్టుకు శాపంగా మారాయి. బ్యాటింగ్ లో రుతురాజ్ ఒక్కడే రాణిస్తున్నాడు. తాజాగా అతను కూడా దూరం కావడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. చెన్నై పరిస్థితి దీనంగా మారిపోయింది. దీంతో ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై పలు సందేహాలు నెలకొంటున్నాయి. ముఖ్యంగా రుతురాజ్ ను భర్తీ చేసే ఆటగాడు ఎవరా..? అని ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రుతురాజ్ గైర్హాజరీలో రాహుల్ త్రిపాఠిని తప్పనిసరిగా టాపార్డర్ లో ఆడించాల్సిన పరిస్థితిలో సీఎస్కే నిలిచింది. తొలి మూడు మ్యాచ్ ల్లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రాహుల్.. పూర్తిగా నిరాశ పర్చాడు. ఆ తర్వాత అతడిని పక్కన పెట్టారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తనకు తుదిజట్టులో చోటు దక్కడం ఖాయంగా మారింది. ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్న రాహుల్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీఎస్కే మిడిలార్డర్లో మార్పులు, చేర్పులు కూడా అనివార్యమయ్యాయి. మరో సీనియర్ ప్లేయర్ దీపక్ హుడా ను జట్టులోకి తీసుకోని పరిస్థితి నెలకొంది. అతను కూడా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాడు. వీరిద్దరూ కాదనుకుంటే ఢిల్లీకి చెందిన యువ ప్లేయర్ వనీశ్ బేడీ, ఆంధ్ర కుర్రాడు షేక్ రషీద్ లను ఆడించవచ్చు. రుతురాజ్ కు రీప్లేస్మెంట్ గా ఎవరినైనా తీసుకునే అవకాశముంది. మరోవైపు ఈ సీజన్లో ఐదు మ్యాచ్ లు ఆడిన చెన్నై.. నాలిగింటిలో ఓడిపోయి, ఒక్కదానిలోనే విజయం సాధించింది. మిగతా తొమ్మిది మ్యాచ్ ల్లో కనిసం ఏడు మ్యాచ్ ల్లో విజయం సాధిస్తేనే ప్లే ఆఫ్ బరిలో ఉంటుంది. ఇక రుతురాజ్ దూరం కావడంతో జట్టును నడిపే భారం ధోనీపైనే పడింది. 2008 నుంచి 2023 వరకు అప్రతిహతంగా చెన్నైని నడిపించిన ధోనీ.. జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఇక గత సీజన్ నుంచి పగ్గాలు రుతురాజ్ కు అందించగా, కనీసం జట్టు ప్లే ఆఫ్స్ కు కూడా చేరలేదు. మధ్యలో కూడా ఒకసారి రవీంద్ర జడేజాను కెప్టెన్ చేయగా, అప్పుడు కూడా జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. అప్పుడు కూడా ధోనీనే జట్టు పగ్గాలు చేపట్టాడు. ఇక కొత్త సారథిపై జట్టు కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. జట్టు క్లిష్ట పరిస్థితులో ఉన్నప్పుడు ఆదుకునేందుకు తనెప్పుడు సిద్దంగా ఉంటాడని, తాజాగా మరోసారి తన నుంచి అలాంటి స్పందన వచ్చిందని పేర్కొన్నాడు. ఏదేమైనా తలా ధోనీ కెప్టెన్ గా రాకతోనైనా సీఎస్కే పరిస్థితి మెరుగు పడుతుందని సగటు చెన్నై అభిమాని ఆశపడుతున్నాడు. ఇక శుక్రవారం డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుతో మ్యాచ్ ద్వారా రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి దిగుతున్నాడు.





# ఆర్సీబీపై రాహుల్ ఫుల్ ఫైర్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం జరిగిన మ్యాచ్?లో ఢిల్లీ క్యాపిటల్స్ 6వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ విజయంలో ఢిల్లీ ప్లేయర్ కేఎల్ రాహుల్ (93లి పరుగులు) కీలక ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. తనదైన క్లాస్ బ్యాటింగ్?తో ఆర్సీబీకి విజయాన్ని దూరం చేశాడు. అయితే గ్రౌండ్?లో ఎప్పుడూ సైలెంట్?గా ఉండే రాహుల్ తాజా మ్యాచ్? అనంతరం ఉగ్రరూపం చూపించాడు. విన్నింగ్ షాట్ బాదిన తర్వాత అతడు అగ్రెసివ్?గా సంబరాలు చేసుకున్నాడు. బ్యాట్?తో మైదానంలో సర్కిల్? గీస్తూ, ‘ఇది నా హోం గ్రౌండ్’ అని అర్థం వచ్చేలా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఈ సమయంలో రాహుల్ ఫుల్ ఫైర్?లో కనిపించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఈ సంబరాలు ఎవరిని ఉద్దేశించి చేసుకున్నాడో అంటూ నెట్టింట చర్చ మొదలైంది. మరోవైపు ‘లోకల్ బాయ్ రాహుల్’ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే చిన్నస్వామి తన హోం గ్రౌండ్? అని, ఇక్కడ ఎలా ఆడాలో తనకు బాగా తెలుసని రాహుల్ మ్యాచ్ అనంతరం చెప్పాడు. ‘ స్టేడియం చిన్నదే కానీ, పిచ్ మాత్రం ఛాలెంజింగ్?గా. తొలుత 20 ఓవర్లు వికెట్ కీపింగ్ చేయడం వల్ల నాకు కలిసొచ్చింది. ఇక్కడ ఎలా ఆడాలో అర్థమైంది. బంతి నెమ్మదిగా వస్తుందని అనిపించింది. మంచి ఓపెనింగ్ దక్కితే చాలని అనుకున్నా. నేను భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తే వారికి ఏది టార్గెట్ అవుతుందనేది తెలుసు. అందుకే మొదట్లో నెమ్మదిగా ఆడాల్సి వచ్చింది. నా క్యాచ్‌ను వదిలేయడం కూడా కలిసొచ్చింది. ఇది నా గ్రౌండ్. నా హోమ్. నాకంటే ఇంకెవరికి ఇక్కడి పరిస్థితులు తెలుస్తాయి. చిన్నస్వామిలో ఆడడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తా’ అని రాహుల్ అన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఆర్సీబీ నిర్దేశించిన 164 పరుగుల టార్గెట్?ను ఢిల్లీ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. రాహుల్ (91), ట్రస్టన్ స్టబ్స్ (38లి) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 163 పరుగులు చేసింది.



# విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది!!

భారత స్టార్ విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా తను చాలా యానిమేటెడ్ గా కనిపించాడు. ఈ మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై 6 వికెట్లతో సునాయసంగా ఢిల్లీ గెలుపొందింది. మ్యాచ్ మధ్యలో కెప్టెన్ రజత్ పతిదార్ పై అసంతృప్తితోనే కోహ్లీ ఇలా ప్రవర్తించాడని మ్యాచ్ కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్న వీరేంద్ర సెహ్వాగ్, ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించారు. నిజానికి ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆర్సీబీ ఓడిపోయింది. ఆ తర్వాత ఒక దశలో పవర్ ప్లేలో డీసీని బాగా కట్టడి చేసి, మూడు వికెట్లు తీసినా.. ఆ తర్వాత పట్టు కోల్పోయి ఓటమి పాలైంది. లోకల్ ప్లేయర్ కేఎల్ రాహుల్ విధ్వంసక ఫిఫ్టీ (53 బంతుల్లో 93 నాటౌట్, 7 ఫోర్లు, 6 సిక్సర్లు)తో జట్టును ఒంటరిగా విజయతీరాలకు చేర్చాడు. ఇక జట్టు మెంటార్ దినేశ్ కార్తీక్ తో కోహ్లీ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీనిపై అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హొరెత్తిస్తున్నారు. డీసీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒకనొక దశలో బౌండరీ లైన్ వద్ద విరాట్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అప్పుడే అక్కడికి వచ్చిన మెంటార్ దినేశ్ కార్తీక్ తో ఏదో చర్చిస్తూ కనిపించాడు. కాస్త యానిమేటెడ్ గా మైదానం వైపు చేతులు చూపిస్తూ, ఏదో చెబుతూ కనిపించాడు. దానికి దినేశ్ అవునంటూ సమాధానమిచ్చాడు. ఆ తర్వాత ఏదో కంప్లయింట్ చేస్తున్నట్లు విరాట్ బాడీ లాంగ్వేజీ కనిపించింది. నిజానికి దినేశ్ తో అతను ఏం మాట్లాడాడో స్పష్టత లేకపోయినప్పటికీ, కెప్టెన్ రజత్ పై కాస్త అసంతృప్తితోనే చర్చి జరిపినట్లు ప్రచారం అవుతోంది. ఇక డీసీతో ఓటమిపై రజత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటింగ్ వైఫల్యంతోనే జట్టు ఓటమిపాలైందని విమర్శించాడు. ఒక దశలో మంచి ఆరంభం లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదని, 80/1 నుంచి 90/4 గా మారడం ఎంతమాత్రం సరికాదని మండిపడ్డాడు. బ్యాటర్లు సరైన ఇంటెంట్ తో బ్యాటింగ్ చేయాలని సూచించాడు. బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 163 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (17 బంతుల్లో 37, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (37) తో టాప్ స్కోరర్లు గా నిలిచారు. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను సునాయసంగా ఢిల్లీ పూర్తి చేసింది. 17.5 ఓవర్లలో 4 వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుతమైన ఫిఫ్టీ తో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడాడు. బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఈ సీజన్లో నాలుగో విజయం సాధించిన రెండో జట్టుగా గుజరాత్ టైటాన్స్ సరసన నిలిచింది. మొత్తానికి పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# ప్రియాంష్ ఆర్యపై ప్రీతి ఎమోషనల్ ట్వీట్



పంజాబ్ కింగ్స్ యువ బ్యాట్స్‌మన్ ప్రియాంష్ ఆర్య తన అద్భుతమైన ఆటతీరుతో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిన నేపథ్యంలో, బాలీవుడ్ నటి, %ాదీఖూా% సహ యజమాని ప్రీతి జింటా తనపై ప్రేమను, గర్వాన్ని హృదయపూర్వకంగా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 8, 2025న కొత్తగా నిర్మించబడిన ముల్లాన్‌పూర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ప్రియాంష్ ఆర్య చెన్నై సూపర్ కింగ్స్‌పై అజేయ సెంచరీతో (42 బంతుల్లో 103 పరుగులు) చరిత్ర సృష్టించాడు. అతని పర్ఫార్మెన్స్ కేవలం అభిమానులను, జట్టును మాత్రమే కాదు, ప్రీతి జింటా వంటి యజమానులను కూడా ఆకర్షించింది.ఆ మ్యాచ్ అనంతరం, ప్రీతి జింటా %శ% (మాజీ ట్విట్టర్) ద్వారా ఒక భావోద్వేగ గమనికను పంచుకున్నారు. “నిన్న రాత్రి చాలా ప్రత్యేకంగా మారింది. మేము ఒక లెజెండ్ గర్జనను చూశాం, ఒక ప్రకాశవంతమైన నక్షత్రం జన్మించడాన్ని చూశాం!” అంటూ ఆమె మొదలుపెట్టారు. కొన్ని రోజుల క్రితం ప్రియాంష్‌ను మొదటిసారి కలిసినప్పుడు అతను సిగ్గుపడేలా, నిశ్శబ్దంగా ఉన్నాడని, మాట్లాడేందుకు కూడా ముందుకురాలేదని ఆమె చెప్పారు. అయితే మైదానంలో అతని ఆటతీరు దాని పూర్తి విరుద్ధంగా ఉండటం అద్భుతం అని ఆమె పేర్కొన్నారు. “ముందుగా మైదానంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేసి, 42 బంతుల్లో 103 పరుగులు చేయడం చాలా గొప్ప విషయం. నిన్ను చూసి ఎంతో గర్వంగా ఉంది ప్రియాంష్,” అని ప్రీతి పేర్కొన్నారు. “మాటల కంటే చర్యలు ఎలా బిగ్గరగా మాట్లాడతాయో నువ్వే ఉదాహరణ. నవ్వుతూ, ప్రకాశిస్తూ ఉండి మైదానంలోనూ బయటనూ అందరికీ స్ఫూర్తిగా ఉండి,” అంటూ ఆమె ఎమోషనల్ మెసేజ్‌ను ముగించారు. పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 219/6 భారీ స్కోరు చేసింది. ఈ స్కోరులో ప్రధాన హీరోగా నిలిచిన ప్రియాంష్ ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతని ఇన్నింగ్స్ ధాటికి చెన్నై బాగా యత్నించినప్పటికీ 201/5 స్కోరుతో 18 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యింది. పంజాబ్ ఈ సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లలో మూడవ విజయం నమోదు చేసి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి చేరుకుంది.ఈ మ్యాచ్ ప్రియాంష్ ఆర్యకు కేవలం ఒక గేమ్‌నే కాదు, జీవితాన్ని మార్చిన ఘట్టంగా మారింది. మైదానంలో ఓ యువ ఆటగాడు ఎలా తన ప్రతిభను ప్రపంచానికి చాటగలడో ఈ మ్యాచ్‌లో ప్రియాంష్ చేసిన పర్ఫార్మెన్స్ దానికి ప్రతీకగా నిలిచింది. ప్రీతి జింటా తన ఎమోషనల్ హార్ట్‌ఫెల్ట్ మెసేజ్‌తో ఆ అభినందనకు ఓ విలక్షణ ముద్ర వేసింది. “రోర్ ఆఫ్ ఎ లెజెండ్” అన్న మాటలు ప్రియాంష్ ఆర్య పేరిట క్రికెట్ అభిమానుల గుండెల్లో నిలిచిపోయాయి.

# పిచ్ క్యూరేటర్లపై ఆర్‌సీబీ కోచ్ డీకే విమర్శలు

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఫ్రాంచైజీలు.. పిచ్ క్యూరేటర్ల మధ్య జరుగుతున్న వివాదానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మెంటార్, బ్యాటింగ్ కోచ్ దినేశ్ కార్తీక్ మరింత ఆజ్యం పోసాడు. తాము కోరిన పిచ్‌ను బెంగళూరు క్యూరేటర్ సిద్ధం చేయలేదని తెలిపాడు. అతను తయారు చేసిన చెత్త పిచ్‌ల కారణంగానే బెంగళూరు వేదికగా జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌లు.. పిచ్ క్యూరెటర్లపై విమర్శలు గుప్పించారు. పిచ్ క్యూరెటర్లు తమకు హోమ్ అడ్వాంటేజ్ లేకుండా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రతీ టీమ్ తమకు అనుకూలంగా పిచ్‌లను తయారు చేసుకొని హోమ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకుంటుంది. కానీ ఈ సీజన్‌లో చాలా జట్లు హోమ్ గ్రౌండ్‌లో ఓటమిపాలవుతున్నాయి. అదేం విచిత్రమో గానీ.. ఈ సీజన్‌లో బయటి వేదికలపై దుమ్ము రేపుతున్నఆర్‌సీబీ.. సొంతగడ్డపై మాత్రం తేలిపోతుంది. రెండు వరుస విజయాల తర్వాత చిన్నస్వామి స్టేడియంలో ఆడిన తొలి మ్యాచ్‌లో ఓడిన ఆర్‌సీబీ.. గత మ్యాచ్‌లో వాంఖడే వేదికగా ముంబైపై సంచలన విజయాన్నందుకుంది. కానీ మళ్లీ సొంత మైదానంలో తేలిపోయింది. బుధవారం బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీని చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన దినేశ్ కార్తీక్.. స్లో పిచ్‌ల కారణంగా తమ జట్టు ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. కేఎల్ రాహుల్‌ను ఔట్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. ‘టీ20 క్రికెట్‌లో పరుగుల వరద పారితేనే అటు బ్రాడ్ కాస్టర్స్.. ఇటు అభిమానులకు పండుగ. ప్రేక్షకులు బౌండరీలనే ఎక్కువగా ఇష్టపడుతారు. మా రెండు హోమ్ మ్యాచ్‌లకు మంచి వికెట్ తయారు చేయాలని క్యూరెటర్‌ను కోరాం. బ్యాటింగ్ అనుకూలంగా ఉంటే పిచ్‌లు రెడీ చేయమని చెప్పాం. కానీ రెండు మ్యాచ్‌ల్లో స్లో వికెట్ తయారు చేశాడు. ఈ రెండు పిచ్‌లు బ్యాటింగ్‌కు సవాల్‌గా మారాయి. అయినా మా బ్యాటర్లు క్రీజులో ఉండి పోరాడే ప్రయత్నం చేశారు. కానీ స్ట్రైక్ రొటేట్ చేయడం.. షాట్స్ ఆడటం కష్టమైంది. పిచ్‌కు తగ్గట్లు మా దూకుడును నియంత్రించుకునే ప్రయత్నం చేశాం. కానీ ఇది టీ20. షాట్స్ ఆడాల్సిందే. మా బ్యాటర్లు కొందరు పరుగులు రాబట్టారు. మేం క్యూరెటర్‌తో చర్చించే ప్రయత్నం చేస్తాం. అతనిపై మాకు నమ్మకం ఉంది. మా నుంచి మేం చేయాల్సింది చేస్తాం. పిచ్ స్లోగా ఉన్నా.. మా ఆటగాళ్లు అద్భుతంగా పోరాడారు. బౌలర్లు చెలరేగడంతో ఢిల్లీ 50/4కే పరిమితమైంది. ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్‌లో ఒక్కరిని ఔట్ చేసినా మాకు విజయం దక్కేది. ఈ ఇద్దరూ హై క్వాలిటీ ఇంటర్నేషనల్ ప్లేయర్స్.’అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు.




# ముంబయి ఆల్‌రౌండర్ కార్బిన్‌పై ఏడాది నిషేధం



ముంబయి ఇండియన్స్ ప్లేయర్?కు షాక్ తగిలింది. అతడిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బ్యాన్ చేసింది. దీంతో ఆ ఆటగాడు పాకిస్థాన్ సూపర్ లీగ్?లో పాల్గొనలేదు. అతడిపై ఏడాది కాలం పాటు నిషేధం ఉంటుందని పీసీబీ వెల్లడించింది. సౌతాఫ్రికా ఆల్?రౌండర్ కార్బిన్ బాష్ ఇటీవల పీఎస్?ఎల్? ఫ్రాంచైజీ పెష్?వార్ జల్మీకి ఎంపికయ్యాడు. మరోవైపు ముంబయి ఇండియన్స్ ప్లేయర్ లిజార్డ్ విలియమ్స్ గాయం కారణంగా దూరం కావడం వల్ల కార్బిన్ బాష్?ను రిప్లేస్?మెంట్?గా తీసుకుంది. అయితే ఈ రెండు టోర్నీలు ఒకేసారి జరుగుతుండడం వల్ల కార్బిన్ ఐపీఎల్?కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. పీఎస్?ఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. దీంతో తమతో చేసుకున్న ఒప్పదం ఉల్లంఘించినందుకు పీసీబీ అతడికి లీగల్ నోటీసులు పంపింది. అలాగే కార్బిన్?పై ఏడాది నిషేధం విధించింది. కాగా, ఈ సస్పెన్షన్?పై బాష్ స్పందించాడు. పీఎస్?ఎల్ నుంచి వైదొలగినందుకు అక్కడి అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. ‘%బూా%ను తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. ముంబయి ఇండియన్స్ బలమైన ఐపీఎల్ జట్టు మాత్రమే కాదు. ఇతర లీగ్?ల్లో కూడా ముంబయి ఫ్రాంచైజీలు ఉన్నాయి. అందుకే నా భవిష్యత్? కోసం ఈ నిర్ణయం తీసుకున్నాను. పీఎస్?ఎల్ నుంచి వైదొలగినందుకు పాక్ అభిమానులకు సారీ చెబుతున్నా. దీనికి బాధ్యత వహిస్తా. జరిమానాతోపాటు నిషేధాన్ని కూడా అంగీకరిస్తున్నా. భవిష్యత్?లో మళ్లీ పీఎస్?ఎల్?లో ఆడతానని ఆశిస్తున్నా’ అని బాష్ పేర్కొన్నాడు.సాధారణంగా పీఎస్?ఎల్ ప్రతి సీజన్? ఫిబ్రవరి, మార్చి నెలలో జరగుతుంది. కానీ, పాకిస్థాన్ క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉండడం వల్ల ఏప్రిల్‌- మే విండోలోనే టోర్నీ నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 11న ఇది ప్రారంభం కానుంది. దీంతో ఐపీఎల్‌- పీఎస్?ఎల్ టోర్నీల్లో క్లాష్ ఏర్పడింది. ఈ క్రమంలోనే బాష్ పీఎస్?ఎల్? కంటే ఐపీఎల్?లో ఆడేందుకే మొగ్గు చూపాడు. అంతేకాకుండా సౌతాఫ్రికా టీ20 లీగ్?లో బాష్ ముంబయి కేప్? టౌన్? ఫ్రాంచైజీకి ప్రాకినిధ్యం వహిస్తున్నాడు.

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




# విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల

చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.


# మే 9న హరిహరవీరమల్లు విడుదల

**● ర్యూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్‌ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు.హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. తొలిభాగం 'హరి హర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటించారు. అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉండడంతో ఈ సినిమా షూటి ంగ్ లేట్ అయింది. ముందుగా మార్చి 28న విడుదల చేయాలని భావించినా.. మే 9కు వాయిదా వేశారు.




# మాస్ జాతరతో వస్తోన్న రవితేజ




వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. -టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడి కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు- చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ-శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.అభిమానులకుఈ'మాస్‌జాతర'పండుగలా మారనుంది.



# పూరి,ఛార్మిల చిత్రంలో టబూ

వరుస డిజాస్టర్లతో ఇబ్బంది పడుతున్న పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని ఛార్మి కౌర్ నిర్మాతగా నిర్మించబోతున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు తెరమీదకి వస్తూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఈ సినిమాలో టబూ లేదా రవినా టాండన్, ఇద్దరిలో ఒకరు కీలక పాత్రలో నటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఎట్టకేలకు టబూ ఫిక్స్ అయింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, పూరి జగన్నాథ్, ఛార్మితో కలిసి టబూతో ఉన్న ఒక ఫోటోని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. పూరి జగన్నాథ్ చెప్పిన లైన్ విని సేతుపతి బాగా ఎ-క్సై-÷-సట్ అయ్యాడని, ఎప్పుడెప్పుడు సినిమా మొదలు పెడదామా అని ఎదురు చూస్తున్నాడని అంటు-న్నారు. ఇక ఈ సినిమాలో టబూ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లు-గా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాతో పూరి జగన్నాథ్ మంచి కంబ్యాక్ ఇస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.

# నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష



సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరిత మైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమే స్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండి పడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలే దన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చు కుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టిం గ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.

# కొత్తగా స్కూల్‌కు వెళుతున్నట్లుగా ఉంది

**● దర్శకత్వ బాధ్యతలపై హృత్రిక్ రోషన్**

హీరోగా విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు స్టార్ హీరో హృతిక్ రోషన్. ఇప్పుడీ హీరో దర్శకుడిగా మారనున్న విషయం తెలిసిందే. 'క్రిష్ 4'కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనిపై ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఎంతో భయంగా ఉందన్నారు. నాకు దర్శకత్వంపై మొదటినుంచి ఆసక్తి ఉంది. కానీ, ఇప్పుడు భయపడుతున్నాను. మళ్లీ కొత్తగా స్కూల్‌కు వెళ్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఇది నాకు పూర్తి భిన్నమైన రంగం. దర్శకుడు అంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి. ఎన్నో పరిశోధనలు చేయాలి. భవిష్యత్తులో ఎందుకు దీన్ని ఎంచుకున్నానా అని కూడా అనిపిస్తుంది. ఇలాంటివి ఎన్నో ఎదుర్కోవాలి. అన్నిటికీ సిద్ధపడే దర్శకుడిగా అడుగులు వేస్తున్నా. ఎప్పుడూ మీ ప్రేమను గుర్తుంచుకుంటానని తెలిపారు.ఇక హృతిక్ ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో హృతిక్ త్రిపాత్రాభినయంలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. హీరో పాత్రతో పాటు విలన్‌గానూ కనిపించనున్నారట. బాలీవుడ్‌లోని అగ్ర నటీనటులు ఇందులో భాగం కానున్నారట. ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖ ఇందులో నటించనున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అలాగే ఓ కీలక పాత్రలో నోరా ఫతేహి కనిపించనున్నట్లు- సమాచారం.




# అక్కకి ప్రియ తమ్ముడిని.. విజయశాంతి కాళ్లకి మొక్కిన హీరో

టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా రూపొందుతున్న చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఇందులో విజయశాంతి కీలక పాత్ర పోషిస్తుంది. సరిలేరు నీకెవ్వరు చిత్రం తర్వాత విజయశాంతి నటిస్తున్న ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఏప్రిల్ 18న మూవీ ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిత్ర బృందం మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉంది. ఇందులో భాగంగా 'ముచ్చటగా బంధాలే' అంటూ సాగే లిరికల్ వీడియోను చిత్ర బృందం రిలీజ్ చేసింది. అయితే ఇందుకు సంబంధించిన ఈవెంట్‌లో పాల్గొన్న విజయశాంతి చిత్ర బృందాన్ని పరిచయం చేశారు.ఇక ఈ సినిమాలో సీనియర్ నటుడు బబ్లూ పృథ్వీరాజ్ కీలక పాత్ర పోషించారు. పెళ్లి సినిమాతో మంచి పాపులారిటీ తెచ్చుకున్న పృథ్వీరాజ్ ఆ తర్వాత పలు సినిమాలలో హీరోగా కూడా చేశాడు. అయితే ఎందుకో కొంత గ్యాప్ ఇచ్చిన పృథ్వీ ఇటీవల క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాలు చేస్తున్నాడు. ఈ మధ్య కాలంలో విడుదలైన చాలా సినిమాలలో పృథ్వీ కీలక పాత్రలలో కనిపించి మెప్పించాడు. ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో కూడా పృథ్వీ ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్టుగా తెలుస్తుంది. అయింది. అయితే చిత్ర బృందానికి సంబంధించి అందరిని ఒక్కొక్కరిగా పిలిచి పరిచయం చేస్తుండగా, బబ్లూ పృథ్వీరాజ్‌ను కూడా పిలిచి విజయశాంతి మాట్లాడారు.ఆ సమయంలో పృథ్వీ విజయశాంతి కాళ్లకు నమస్కరించారు. 'మీరు నా చిన్న తమ్ముడు' అని విజయశాంతి అనగా.. 'నేను ఈ అక్కకు ప్రియమైన తమ్ముడిని' అంటూ పృథ్వీ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. 1999లో శరత్ కుమార్, విజయశాంతి కీలక పాత్రల్లో రూపొందిన 'రాజస్థాన్' సినిమాలో పృథ్వీ నటించారు. ఆ తర్వాత 'వైజయంతి' సినిమాలో విజయశాంతి సోదరునిగా నటించారు. ఇక అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమా నుంచి మాస్ సాంగ్ 'నాయాల్ది' రిలీజ్ కాగా ఆకట్టుకుంటోంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656